# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక


శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా

ఫోన్ (0863) 2293645, 2293862, 2293206.

web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com



**సంపాదక వర్గము**

మిస్. పి. ఇందిరాదేవి

డా॥ యమ్. స్వర్ణముఖి

సి.వి. రమణ బాబు

పి.యస్.ఆర్.కె. ప్రసాద్

కె. మురళీ మోహన వర్మ



సంపుటి 39 సంచిక 7
పేజీలు 44
మార్చి 2020

5సం॥ల చందా రూ. 250

2సం॥ల చందా రూ. 120

సంవత్సర చందా రూ. 60

విడిప్రతి వెల...... రూ. 5

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్ , A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి.
M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా
మేనేజరు
సమర్థ సద్గురు మాగజైన్
శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు
గుంటూరు జిల్లా

Printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor PALURI SIVA RAMA KALI PRASAD


**ఈ సంచికలో** ............................ ....... **పేజీ**


శ్రీకృష్ణ కర్ణామృతము ........................................4
శ్రీబాబూజీ ఉవాచ........................................ 5
అమ్మమాట........................................ 8
రామాయణంలో స్త్రీ పాత్రలు ........................10
ఆర్తత్రాణ పరాయణుడు - గురుదేవుడు........................12
సమర్థ సద్గురు యాజమాన్యం వివరాలు14
శ్రవణం ........................................15
శ్రద్ధాంజలి ........................................ 18
భాష్పాంజలి ........ ........................19
మనిషి విలువ ......... ........................ ......... ....21
సాధనే ముక్తికి మార్గం ............ ....................25
సత్సంగామృతం ........................................27
గుర్వష్టకమ్ ........................................29
భజ గోవిన్దమ్ ........................................31
శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు........................33
సమదృష్టి ........................................34
కైవల్యోపనిషత్ ... ........................................36
బెంగుళూరు బ్రాంచ్ సంస్థాపనము.....37
సమర్థ సద్గురునాథుని దివ్యచరిత్ర.....38
విష్ణు కథలు ....... ........................ ....................41

# శ్రీ కృష్ణ కర్ణామృతము - సుశీలా ప్రసాద

**ద్వితీయాశ్వాసము - 79వ శ్లో॥**

**ప్రహ్లాద భాగదేయం నిగమ మహావేదర్గుహాన్త రాధేయమ్ ।**

**నరహరి పదాభిధేయం విబుధ విధేయం మమాను సంధేయమ్ ॥**

తాత్పర్యము -

ప్రహ్లాదుని భాగ్యమును, వేదగుహ యందు వసించినదియు, నరసింహ నామము గలదియు, విద్వాంసుల కెరుగ దగినదియు నగు వెలుగును ఆశ్రయించెదను.



బాలగోపాలుని లీలలు, ఆటపాటలు, అంద చందాలు అన్నీ తనివితీరా దర్శించిన మధుర కవి లీలాశుకుడు యీ శ్లోకంలో నరసింహ స్వామి రూపంలో చూసి, రెండు రూపాలకు భేదం లేదనే భావనతో తాను అనుభవించిన ఆనందాన్ని మనందరికీ అందించాడు. పరమాత్మ తత్త్వం నామరూపాలు వేరయినా, ఒకటే అనే సంగతి మనకు తెలియజెప్పాడు కవి అనుభవంగా. విద్వాంసులకి ఎరుగ దగిన వెలుగు అదే. ఆ వెలుగును ఆశ్రయించాలి!

* శ్రీబాబు ఎవరి రక్షణ కోసం కారు ఏర్పాటు చేశారు?
* ఆత్మనాశనం కోసం పుట్టినవాడెవడు?
* చావు భయం ఎవరికి పోతుంది?
* మనలో అంతర్లీనంగా వున్న రాక్షస లక్షణాలు ఏవి?
* భార్య ఔన్నత్యాన్ని ప్రశంసించడమనే అరుదైన పని చేసిన భర్త ఎవరు?
* సాధకుడికి అసాధ్యమైనది లేదు ఎందుకు?
* రాముడు ఆంజనేయునికిచ్చిన బహుమతి ఏది?
* స్వదేశం, విదేశం అంటే ఏమిటి?
* బహుదూరపు బాటసారి ఎవరు?

*సమాధానాలు లోపలి పేజీలలో........................*

# శ్రీబాబూజీ ఉవాచ

- కీ.శే. పరాశర ప్రసాద్

7-3-1980

ఈరోజు ఉదయం శ్రీ బాబూజీ వ్యాహ్యాళి అనంతరం భక్తులకు బోధ చేశారు. ముందుగా పోతులూరి వీరబ్రహ్మంగారి చరిత్ర కొంతవరకు పఠించాం.



శ్రీ బాబూజీ మాట్లాడుతూ "మహాత్ములు జీవులను తరింప జేయడానికి ఉద్భవిస్తారు. అయితే వారిచ్చిన సలహాలను పాటించినవాడే తరిస్తాడు. మంచి జన్మ సంస్కారం బలీయంగా ఉంటే మహాత్ములు ఇచ్చే సలహాలను వింటారు. ఈ జన్మలోనే జన్మ రాహిత్యాన్ని పొందుతారు. మంచి సంస్కారం బలీయంగా లేకపోతే ఈ జన్మలో జన్మ రాహిత్యాన్ని పొందజాలరు. ఇంకా కొన్ని జన్మల శేషం మిగిలిఉంటుంది.

జన్మరాహిత్యాన్ని పొందటానికి కొండయొక్క శిఖరాన్ని అందుకోవాలి. శిఖరానికి ఒకటి రెండు అడుగులు వరకు ఆ కొండ శిఖరాన్ని ఎక్కాడనుకోండి, ఆ శిఖరాగ్రంలో ఉన్న ఫలము కనబడుతూ ఉంటుంది. కాబట్టి, ఎప్పటికైనా దానినే అందుకుంటాడుగాని, క్రింది మెట్టుకు వెళ్ళడు. ఈ జన్మలో శిఖరాగ్రానికి చేరకపోయినా, మరుజన్మలో, ఈ జన్మలో ఆర్జించిన మంచి సంస్కారం ఫలంతో, తప్పక జన్మ రాహిత్యాన్ని పొందుతాడు.

చెట్టుపైన ఒక ఫలం ఉందనుకోండి. అది పరిపక్వస్థితికి రాకపోతే అలానే చెట్టునంటిపెట్టుకొని ఉంటుంది. పరిపక్వస్థితికి రాగానే చెట్టు నుంచి రాలిపోతుంది. మహాత్ములకు ఎప్పుడు భవబంధము అనే లింకు విడగొట్టాలో బాగా తెలుసు. పరమాత్మ చుట్టూ జీవులన్నీ ఒక గొలుసుతో కట్టబడినట్లు ఆవరించి ఉంటాయి. కాబట్టే జీవులన్నీ ప్రకాశిస్తున్నాయి.

గొలుసులో ఉన్న జీవులు కర్మ పరిపక్వమైపోగానే గొలుసునుండి విడిపడి పరమాత్మలో ఐక్యమవుతాయి. కాబట్టి ఆత్మనుండి పరమాత్మను వేరుచేయగలమా?

కర్మ పరిపక్వంగాని జీవులను మాత్రం, పరమాత్మ, తన చుట్టూ ఉన్న గొలుసులోనికి చేరుస్తాడు. జీవులు భ్రాంతిచేత శరీర వ్యామోహాన్ని పెంచుకొని, చావు బ్రతుకుల మధ్య సుఖదుఃఖాలతో బాధపడతారు. జీవభ్రాంతి తొలగినవారికి చావు అంటే భయం ఏమున్నది? మహాత్ములు భక్తులని తరింపజేయటానికి, జీవభ్రాంతిని తొలగించటానికి అనేక మార్గాలను సృష్టిస్తారు. ఏమార్గమైనా ఒక్కటే.

కుమ్మరివాడు కుండని తయారుచేస్తాడు. ఆ కుండ పగిలింది అనుకోండి, అంతమాత్రం చేత ఆ కుండలోని ఆకాశం నశించిందా! అది మహాకాశంలో లీనమైంది. అలాగే జీవభ్రాంతి పోగొట్టుకున్నవాడికి జన్మరాహిత్యం కల్గుతుంది.

నావను వెదకుమురా ఈ నరజలధిలో సంసార కర్మబంధములను తొలగించుటకు పరమయోగి పదములు సేవింపరా! హరినామస్మరణ చేయుమురా! జన్మ రాహిత్యము పొందుమురా! ఇది సత్యము! ప్రసాదు వాక్కురా! నిక్కమురా జీవా!

సాక్షాత్తూ పరమేశ్వరుడు మానవాకారంలో అవతరించటం, మీరు పాపఫలము అంటారా! పరమేశ్వరునికి పాపఫలమేమిటి? అదంతా కేవలం జీవులను తరింపజేయటానికి ఒక ఘటన. సమస్త జీవరాసుల్లో ఉంటే ఆత్మవస్తువు ఒక్కటే. అదే పరమాత్మ. పరమాత్మ కనబడటం లేదని లేడంటారు. అదే అజ్ఞానం. అహంకార, మమకారములనే ద్వైతస్థితి తొలగినపుడు అజ్ఞానం తొలగిపోతుంది.

రేడియో, ఫ్యాన్, ఫ్రిజ్ ఇంకా ఎన్నో పరికరాలకి పనిచేసే శక్తి ఇచ్చే విద్యుచ్ఛక్తి ఒక్కటే కదా! మరి ఆ శక్తికి రూపం ఉన్నదా? అయితే ఈ ఉపాధులన్నింటికి శక్తి ఎక్కడనుంచి వచ్చింది? ఆ శక్తి కనబడటం లేదని విద్యుత్ ప్రవహించు రాగితీగను ముట్టుకుంటే ఏమవుతుంది? విద్యుత్ ప్రవహించే రాగితీగకు ఎన్ని బల్బులు తగిలించినా ప్రకాశిస్తాయి. ఆ తీగలోని శక్తి హరిస్తుందా?

అలాగే మహాత్ములు వారిని ఆశ్రయించిన అందరికి ప్రకాశాన్ని అందజేస్తారు. వారి శక్తి తరిగిపోతుందా? ఈ దేహం ఒక తాత్కాలికమైన అద్దెకొంప. నీ అసలైన స్థావరం పరమాత్మ, కాబట్టి నీ సొంత ఇంటికి చేరటానికి ప్రయత్నించాలా? లేక అద్దె ఇంటిలోనే ఉండటానికి ప్రయత్నించాలా? అద్దె ఇంటిని ఎంత బాగుచేయించినా ఏం లాభము? స్వంత ఇంటిలో ఉన్న సౌఖ్యం అద్దె ఇంటిలో ఉంటుందా?

చనిపోయినవారిని (పీనుగు) గురించి చావబోయేవారు దుఃఖిస్తారు. అది ఎంత అవివేకం? దీనినుంచి రక్షించేవాడే గురుదేవుడు. గురుదేవుడు, తనను ఆశ్రయించిన భక్తులకు శస్త్రచికిత్సచేసి, సుఖశాంతులను ప్రసాదిస్తాడు. అయితే ఆయన చేసే శస్త్రచికిత్స బాధపెట్టడానికా? వారిని తరింపచేయటానికా!

వైద్యుడు శస్త్రచికిత్సచేసి రోగులను ఆరోగ్యవంతులను చేస్తాడు. మరి వైద్యుడికి రోగులపై ద్వేషభావం ఉంటుందా? వైద్యుడు చేసే శస్త్రచికిత్స రోగులకు సుఖశాంతులను ప్రసాదించటానికా? లేక వారిని కష్టపెట్టటానికా? భక్తులకు అనేక పరీక్షలు పెట్టి వారి మనస్సుకు బ్రహ్మతత్వాన్ని అలవరచటమే గురుమూర్తి లక్ష్యం, లేక ధ్యేయం" అన్నారు.

### పెదనింద్రకొలను శాఖలో కార్యక్రమాలు

**మార్చి 2020**

9 సోమ - పౌర్ణమి - హోళీ - శ్రీసద్గురుపాదపూజ.

18 బుధ - శ్రీగురుదశమి - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ.

25 బుధ - శ్రీ శార్వరి నామ సంవత్సర ఉగాది. శ్రీసద్గురుపాదపూజ.

**ఏప్రియల్ 2020**

2 గురు - శ్రీరామ నవమి

8 బుధ - పౌర్ణమి

17 శుక్ర - శ్రీగురుదశమి.

(గత సంచిక తరువాయి)

# అమ్మమాట

- జపమాల ప్రసాద

## సాధన ఎలా చేయాలి?

సాధన ఎలా చేయాలి. ప్రవృత్తిలో మార్పు తెచ్చుకోవాలి. మనసును నిలిపి ధ్యానం చేసిననాడు వృత్తిరహితం అవుతుంది. 'ధీ' బుద్ధి ఎక్కడ నిలబడిపోతుందో, అదే 'సమాధి' అని చెప్పేవారు బాబు.

'ఇలా కూర్చునే ధ్యానం చేసుకోవాలా?' అని కాదు. ఎందుకంటే 'కూర్చుని చేసుకోవాలి' అనుకోవటం కూడా ఒక రకమైన అహమే. ధ్యానమనేది తిరుగుతూ, సర్వకాల, సర్వ అవస్థలందూ చేసుకోవాలి.

**ఆత్మాత్వం। గిరిజామతిః। సహచరాః ప్రాణాః**
**శరీరం గృహం। పూజాతే విషయోపభోగ రచనా।నిద్రా**
**సమాధిస్థితిః । సంచారః పదయోః ప్రదక్షిణవిధిః ।**
**స్తోత్రాణి సర్వాగిరః। యద్యత్ కర్మ కరోమి తత్తదఖిలం**
**శంభో తవారాధనమ్॥**



అంటే 'ఓ శివా! నువ్వు నా ఆత్మ; నా మనస్సే నీ సహధర్మచారిణియైన గిరిజ; నా ప్రాణాలు నీ సహచరులు; నా యీ శరీరం నీ గృహం. నా మనస్సు చేసే విషయభోగ రచనే నీ పూజ; నిద్ర సమాధి స్థితి; నేను నడిచే ప్రతి అడుగు నీ చుట్టూ ప్రదక్షిణ; నేను మాట్లాడే ప్రతి మాటా నీ స్తోత్రం; ఏయే పనులు నేను చేస్తానో, అవన్నీ కూడా, ఓ పరమేశ్వరా! నీ ఆరాధనే' - అనే స్థితికి మన మనస్సు రావాలి.

అటువంటి అనుభూతి రావాలంటే ఏం చేయాలి? ఎప్పుడు కలుగుతుంది? మన హృదయం నిండా సంపూర్తిగా ఆ గురుమూర్తిని (పరమేశ్వరుని) నింపేసుకున్ననాడు మనకట్టి అనుభూతి తప్పకుండా కలుగుతుంది. తన సేవ చేసేవారికి, ఆ గురుమూర్తే ప్రసాదిస్తున్నారు. ఆయా అనుభూతులను!

ఈ పని 'నేను చేస్తున్నాను' అని అనుకోకండి. ఏ పని చేసినా 'ఇదంతా స్వామి సేవ' అని భావించి చేయండి. ఆ 'సేవా భావంలో' ఎనలేనటువంటి ఆనందం ఉంది. బాబు సేవ అందరం కలసి ఆనందంగా చేసుకోవాలి. మనస్సులో ఎటువంటి ద్వైత భావనా రానీయకండి. ఒకరి

మీద ఒకరు చెప్పుకోకూడదు. ఒకవేళ ఎవరైనా మీ మనస్సు నొప్పించినా, 'బాబూ! మీరే వారి మనస్సు మార్చుకోండి' అని ఒక దండం పెట్టుకోవాలి. ఉపాధి భావనని వదిలేయండి. అన్ని ఉపాధులను ప్రకాశింపజేసే ఏకత్వమైన చైతన్యాన్నే దర్శించడం అలవాటు చేసుకోండి. నిష్కామకర్మ యోగం అవలంబించండి.; అది ఆత్మానుభూతిని కలుగజేస్తుంది. ఆత్మవస్తువుతో కలిసి వుండటమే 'యోగం' అంటే. అది మనని కోరిక లేనటువంటి స్థితికి తీసుకు వెళ్తుంది.

ఇంటినిండా సామానులు చిందరవందరగా పడేసి వుంటే యింక స్వామి కూర్చోవడానికి చోటెక్కడ వుంటుంది? అలాగే మన హృదయం నిండా ఈర్ష్య, అసూయ, అసహనము, ఓర్వలేనితనము, యిత్యాది నీచ గుణాలతో నిండిపోయి వుంటే యిక అందులో భగవంతుడికి స్థానమెక్కడ వుంటుంది? కనుక దృఢమైన పట్టుదలతో మనసులోని గుణాలన్నింటినీ తుడిచి పారవేసి, ఆ హృదయమందిరంలో 'హృదయ బాబుని' ప్రతిష్ఠించుకోవాలి.

మనకి ఎనలేనటువంటి సౌఖ్యాలని ప్రసాదిస్తున్నారు బాబు. ఆ 'సౌఖ్యాలు' అనే పదంలోని మొదటి అక్షరం 'సు' అంటే ఆత్మవస్తువుని, మనసులో వుంచుకోవాలి. అప్పుడు మనం ఉపాధి భేదాలు చూడకుండా, ఆత్మవస్తువునే చూడగలుగుతాం.

'అన్నీ బాబే మాకు' అని అనుకున్నప్పుడు, ఆయన పొందిన ఆనందం పొందడానికి ప్రయత్నం చేయండి. సేవా తత్పరతో పనులను చేయండి. సాధనలో ముందంజ వేయండి. ఉత్సాహంతో, ధైర్యంతో, దృఢమైన పట్టుదలతో లక్ష్యార్థాన్ని సాధించాలి. అప్పుడే గురుఋణం తీర్చుకున్న వాళ్ళమవుతాము.

అటువంటి ధైర్యోత్సాహాలు, అఖండ భక్తి, జ్ఞాన, వైరాగ్యములు, అఖండ భోగభాగ్యాలని ప్రసాదించి, గురు పాదుకలు సర్వదా రక్షించుగాక! సుఖీభవ! సుఖీభవ!!

# రామాయణంలో స్త్రీ పాత్రలు

- సుషుమ్నా ప్రసాద

## అనసూయ

శ్రీమద్రామాయణం అరణ్యకాండలో మహాసాధ్వి అనసూయ ప్రవేశిస్తుంది. సార్థక నామధేయురాలైన అనసూయమ్మ తల్లికి అసూయ బిక్కుబిక్కుమంటూ ఆమడ దూరంలో వుంటుంది. ఆమె పరిసరాలలో ప్రవేశించడానికే భీతిల్లుతుంది. సీతారామలక్ష్మణులు తమ వనవాసంలో అత్రిమహాముని ఆశ్రమానికి వచ్చారు. అత్రి మహర్షిని దర్శించి, అర్చించారు. అత్రి మహర్షి రామచంద్రుని కన్నకొడుకులాగ ఆదరించారు. ఆయన తన సతీమణి అనసూయను గౌరవపూర్వకంగా పిలిచి, సీతారామలక్ష్మణులకు పరిచయం చేశారు. ఆయన అనసూయాదేవి విశిష్టతను రామునితో చెప్పాడు.

సాధారణంగా భార్య ఔన్నత్యాన్ని భర్త ప్రశంసించటమనేది చాలా అరుదైన విషయం. దానికి సామాన్య మానవాళిలో పురుషాహంకారం అడ్డువస్తుంది. కాని అత్రిమహర్షి త్రిగుణాతీతుడు. అత్రి అన్న నామధేయంలో త్రిగుణములకు అతీతుడు అని అర్థం. కనుక అహంకార మమకారములకు అక్కడ తావులేదు. మూడు అవస్థలకు విలక్షణమైన మహర్షి. అంతటి ఉదాత్త స్థితిలో వున్న మునీశ్వరునిచేత ప్రశంసింప బడిందంటే నిజంగా అనసూయాదేవి ఔన్నత్యము వర్ణనాతీతము.

ఆ సాధ్వీమతల్లి మాటలకందని మహనీయురాలు. అత్రిమహర్షియే స్వయంగా అనసూయ మహాతపస్విని, పదివేల సంవత్సరాలకు పైగా తపస్సుచేసిన అమూల్యమైన తపోధనురాలని చెప్పారు. ఆమెకు వుదాత్తమైన చరితము వున్నది. ఒకసారి క్షామం వచ్చి పదిసంవత్సరాలు వర్షం లేక, నేల బీటలు వారింది. ఆహార పానీయాలు లేక ప్రజలు అలమటిస్తుంటే పవిత్ర సాధ్వీమతల్లి అనసూయ తన మహిమతో కందమూలములను, ఫలములను సృష్టించి ఋషివాడలో యావన్మందికి ఆహారానికి లోటు లేకుండాచేసి వారందరికీ ఆకలిదప్పికలు తీర్చిన అన్నపూర్ణాదేవి. అంతేకాకుండా ఆమె దేవతలకు కూడా సహాయం చేసింది. పూర్వం దేవకార్యాలను సఫలం చేయడానికి పదిరాత్రులను ఒకరాత్రిగా మార్చిన పతివ్రత అనసూయా దేవి. దేవహూతి, కర్దముల ముద్దుబిడ్డ. కపిల మహర్షికి అనుంగు సోదరి. అన్నిటికంటే మకుటాయమానమైన విశిష్టతయేమంటే ఆమె పూజ్యురాలు,

త్రిమూర్తులకే మాతృమూర్తియై వారిని అడ్డాలలో బిడ్డలుగా మార్చిన దొడ్డ యిల్లాలు. త్రికాలజ్ఞురాలు. ఆమె పతిసేవ చేత జీవితానికి పరిపూర్ణత సాధించుకొనే పరమ సాధ్వి. ఆమె సర్వులకు పూజనీయురాలు, కీర్తి ప్రదాయిని అని అత్రిమహర్షియే స్వయంగా చెప్పారు. ఆమె వద్దకు వెళ్ళి, ఆశీస్సులు పొందమని సీతమ్మతల్లికి సలహాయిస్తారు. బహుశా అత్రిమహర్షి సీతమ్మ భవిష్యత్తులో ఎదుర్కొనవలసిన విపత్తులకు, విషమ పరీక్షలకు దీటైన మనోస్థైర్యాన్ని, జీవిత అవగాహనను, ఆమె ద్వారా పొందగలదని భావించి వుంటాడు. సీతమ్మతల్లి ముఖకమలం చూడగానే, అనసూయాదేవి ఆమె సుగుణాల రాశి, సర్వలక్షణ సమన్విత, మహాసాధ్వి అని గ్రహించి, భర్తనే దైవంగా భావించి సేవించమని చెబుతుంది.

వినయ సంపన్నురాలైన సీతమ్మ అనసూయమ్మ చెప్పిన మాటలను శ్రద్ధగా విని, ఆమె కోరికపై తన బాల్యము గురించి, కళ్యాణము గురించి చెప్పిన ఆత్మకథను విని, ఎంత మధురంగా, మనోహరంగా చెప్పావమ్మా! అని చిన్నారి సీతను ముద్దాడి యిలా చెప్పింది 'నా దగ్గర తపస్సు అనే తరగని సంపద వున్నది. నీకేమి కావాలో కోరుకో. కఠోర నియమ నిష్టలతో దానిని సాధించాను. అర్హతగల నీకు ప్రసాదిస్తాను' అన్నది. దానికి సీతమ్మ 'మీ అనుగ్రహం నాకు చాలు' అన్నది. అప్పుడు అనసూయ సీతాదేవికి వాడని పూలు, వాడని వస్త్రాలు, వాడని ఆభరణాలను, సుగంధాన్ని ఇచ్చింది. భవిష్యత్తులో అవి ఆమెకు ఎంతో వుపకరించాయి. సీతమ్మకు వాడని కీర్తి, వూడని జ్ఞానం, వీడని పతిభక్తితో నిత్యనూతనంగా వుంటే, ఆ పుష్పాలు, వస్త్రాలు, ఆభరణాలు అశోకవనంలో యోగినిలా, తపస్వినిలా వున్నప్పుడు సహకరించాయి. సీతమ్మ సంవత్సరకాలంపాటు లంకలో అశోకవనంలో నిద్రాహారాలు, స్నానపానాదులన్నింటినీ విసర్జించినా సుశోభితమైన సీతాదేవి నివురు గప్పిన నిప్పువలె తేజస్సుతో, సౌగంధియై వర్ధిల్లింది. ఇద్దరు సాధ్వీమతల్లుల మేలు కలయిక, పుడమికే పుణ్యాన్నిస్తుంది. భవిష్యత్తులో సీతామహాదేవి ఎదుర్కొనే సమస్యలకు, ఆపదలకు అనసూయాదేవి ఆశీర్వచనము రక్షణకవచం లాగా రూపొందింది. ఆ మహాసాధ్వి అనసూయాదేవి మహిమలకు మైథిలితోపాటు, మహిళాలోకమంతా తల వంచి నమస్కరించాలి.

# ఆర్తత్రాణ పరాయణుడు

ఎమ్. సుబ్రహ్మణ్యం

భారతదేశం మహాత్ములను కన్న పుణ్యభూమి. పరమదయా మయుడైన ఆ పరమాత్ముడు జీవోద్ధరణకు, జీవులను సన్మార్గంలో పెట్టడానికి మానవ రూపంలో అవతరించి మానవులను ఉద్ధరిస్తూ, గురుపరమాత్మగా వున్నాడు. గురుదేవుని ప్రేమ, కారుణ్యం అనంతం. గురుభగవానుని యందు మనకి కావలసినది భక్తి, విశ్వాసం. 'మీ మనస్సు రెండు నిమిషాలు మీరు నమ్మిన ఆ భగవానుని (గురుదేవుని) మీద నిలిస్తే చాలు, అన్నీ ఆ పరంధాముడే చూసుకుంటాడు' అని మన పూజ్య గురుదేవులు శ్రీబాబూజీ మహరాజ్ ఎన్నోసార్లు తమ బోధామృతంలో చెప్పారు.

'బాబూ! అంటే పలుకుతా, అమ్మా! అంటే పలుకుతా.... మీరు విశ్వసించి ఆర్తితో పిలిస్తే, ఏ పేరుతో పిలిచినా పలుకుతా. రోగం వచ్చినప్పుడు డాక్టర్! డాక్టర్! అంటారుకానీ, నారాయణా! అని ఒక్కసారైనా పలుకడు. అప్పుడు డాక్టర్ జేబు ఘల్లుమంటుంది. మీరు గొల్లుమంటారు... భవరోగాలను తొలగించి ముక్తిని ప్రసాదించేది భగవన్నామం ఒక్కటే దానిని ఎన్ని సార్లు అయినా, ఎక్కడైనా, ఎంతసేపైనా, ఏ పని చేస్తున్నా కూడా చేయవచ్చు.'

మా అమ్మమ్మగారైన కీ.శే శ్రీమతి లక్ష్మీ నరసమ్మ (భీమవరం) మాతో ఆవిడకి బాబూజీ మహరాజ్‌వారితో జరగిన అనుభవాలు ఎన్నో చెబుతూ వుండేవారు. ఆ మధుర స్మృతులలో ఒకటి ఇప్పుడు మీతో పంచుకుంటున్నాను. మా అమ్మమ్మగారు 1968-70 ప్రాంతంలో పశ్చిమగోదావరి జిల్లా చిలుకూరులో టీచరుగా పనిచేస్తూ వుండేవారు. ఆమె తోటి ఉద్యోగస్థుడు ఒకరు శెలవు మీద రాకపోతే ఆ పనిభారం ఆమె మీద పడింది. పరీక్ష పత్రాన్ని దిద్దే సమయంలో ఆమె టైమ్ చూసుకోకుండా రాత్రి 7-30ని॥ల వరకూ పనిలోనే వుండిపోయారు. కానీ అప్పటికే ఆఖరి బస్సు కూడా వెళ్ళిపోయే సమయం కూడా దాటిపోయింది.

ఆవిడ కంగారుగా శ్రీబాబు నామస్మరణ చేసుకుంటూ

కాలినడకన మహాదేవపట్నం - ఉండి రోడ్డుపై వెడుతున్నారు. ఆవిడ అలసిపోయి ఏవైనా వాహనాలు వస్తాయేమోనని ఒకచోట ఆగగా, అక్కడ ఒక కల్లుదుకాణంలో కల్లుతాగుతూ కొంతమంది కనిపించారు. ఆవిడ భయంతో శ్రీబాబు నామస్మరణ ఇంకా ఎక్కువగా చేసుకోసాగారు. కొంతసమయం గడిచిన తరువాత ఒక కారు వచ్చి ఆవిడ ముందు ఆగింది. ఆ డ్రైవర్‌సీట్‌లో కూర్చున్న వ్యక్తి 'ఎక్కడికి వెళ్ళాలమ్మా? రండి నేను దింపుతాను. ఇంత రాత్రి అయింది. ఒంటరిగా వెళ్ళలేరు. రండి. కారు ఎక్కండి' అన్నాడు. ఆ వెనుక సీటులో ఇద్దరు ఆడవారు వున్నారు. శ్రీబాబే తన కోసం ఈ ఏర్పాటు చేసి వుంటారు అని మనస్సులోనే ఆ గురుదేవునికి నమస్కరించుకుని మా అమ్మమ్మగారు కారులో ఎక్కి కూర్చున్నారు. కొంతదూరం వెళ్ళిన తరువాత అతను కారు ఒకచోట ఆపి, 'అమ్మా! మీరు ఇక్కడి నుంచి ఇంటికి వెళ్ళిపోగలరా?' అని అడిగాడు. దానికి ఆవిడ 'నేను వెళ్ళగలను' అని చెప్పి, కారు దిగి థాంక్స్ చెప్పేలోపే, ఆ కారుగాని, ఆ వ్యక్తిగానీ కనబడలేదు. బాగా పొద్దు పోయింది కనుక ఇహ ఆవిడ అక్కడ నుంచి త్వరగా ఇంటికి వెళ్ళిపోయారు.

తరువాత ఒక శనివారం నాడు శ్రీబాబూజీ భీమవరం వచ్చారు. విషయం తెలిసి, మా అమ్మమ్మ బాబు దర్శనార్థం వెళ్ళారు. శ్రీబాబు కుశల ప్రశ్నల తరువాత ఆవిడతో 'ఎవడు కాపాడతాని అంత రాత్రి పూట ఒంటరిగా వచ్చేశావు?' అని అడిగారు. దానికి ఆవిడ 'మీరు వున్నారని, మీరు రక్షిస్తారనే ధైర్యంతో, మీ నామస్మరణ చేసుకుంటూ వచ్చాను బాబు' అని సమాధానం చెప్పారు. దానికి శ్రీబాబు చిరునవ్వుతో 'సరే! పాదం పట్టావు కదా, ఎవరికి తప్పినా నాకు తప్పదు. ఇక ఎప్పుడు కూడా ఇలా రాత్రిపూట పనులు పెట్టుకోకు' అని హెచ్చరికచేసి, ఆశీర్వదించి పంపించారు.

సర్వకాల సర్వావస్థలయందు కూడా శ్రీగురుదేవుల అపారకరుణా కటాక్ష వీక్షణాలు ఆయన పాదపద్మాలను నమ్మిన వారిపై ఎల్లప్పుడూ వర్షిస్తూనే వుంటాయి.

# సమర్థ సద్గురు

[యాజమాన్యం  తదితర వివరాలు]

FORM - 4 ( 8వ నిబంధన ప్రకారము)

| | |
|---|---|
| ప్రచురణ స్థలం | - శ్రీ కాళీ గార్డెన్స్, నంబూరు R.S |
| ఎంత కాలానికి ఒకసారి | - మాస పత్రిక |
| ముద్రాపకుని పేరు | - సి.వి. రమణబాబు |
| జాతి | - భారతీయుడు |
| విలాసము | - D.NO. 3-499 శ్రీకాళీగార్డెన్స్, నంబూరు R.S గుంటూరు జిల్లా , ఆంధ్ర ప్రదేశ్ |
| సంపాదకుని పేరు | - పాలూరి శివరామ కాళీప్రసాద్ |
| జాతి | - భారతీయుడు |
| విలాసము | - D.NO. 3-499 శ్రీకాళీగార్డెన్స్, నంబూరు R.S గుంటూరు జిల్లా , ఆంధ్ర ప్రదేశ్ |
| పత్రిక యజమానులు | - యోగిని శ్రీ చంద్ర కాళీ ప్రసాద మాతాజీ చారిటబుల్ ట్రస్ట్ D.NO. 3-499 శ్రీకాళీగార్డెన్స్, నంబూరు R.S గుంటూరు జిల్లా , ఆంధ్ర ప్రదేశ్ |

పై విషయములు నాకు తెలిసినంత వరకు వాస్తవములని తెలియచేస్తున్నాము.

శ్రీ కాళీ గార్డెన్స్ ( సం) సి. వి. రమణబాబు

ది. 1-3-2020

# శ్రవణం

- రమణ ప్రసాద్

"మన పూర్వ జన్మల పుణ్యం రాశీభూతం చేసికొని వచ్చిన కారణంగా ఈనాడు ఈ దివ్య సన్నిధిలో సత్సంగ కార్యక్రమంలో పాల్గొనే యోగ్యతను మనం పొందగలిగాం. అది ఎలా వచ్చింది అంటే శ్రవణం వల్ల వచ్చింది. అంతే కాదు ఈ జన్మలో కూడా భగవత్తత్త్వం పైన ఉత్సుకత వల్ల ఎన్నో దివ్య ప్రసంగాలు విని ఉండటం కూడా దీనికి దోహదం అయింది చేస్తుంది. మనలో ఉన్న దివ్యశక్తిని ఆచరణలోకి తెచ్చుకోవటానికి శ్రవణమే కారణం.

మనకు భగవంతుడు దూరం కాడు. కృష్ణుడు, రాముడు మనకి దూరం కారు. నీ భావనలో ఆవేదన ఉండాలి. "నేను ఆశ్రయించిన దేవుడు నన్ను నడిపిస్తున్నాడు" అన్న గట్టి విశ్వాసం ఉండాలి. "కృష్ణుడి పైన కీర్తన పాడుతూ ఆ భావంలో లీనమైపోతే, కృష్ణుడు నా ముందు గంతులు వేస్తున్నాడు" అనే అనుభూతి కలుగుతుంది. అంతెందుకు? నాకు దిక్కైన దేవుడు నా దగ్గరే ఉన్నాడు. అది ఎవరికి వారికి అనుభవైక వేద్యం.

"నీ చెవులలో ధ్వనులు మూగపోవక ముందే సృష్టిలో ధ్వనులను ఆలకించాలి" (అన్నమయ్య కీర్తన) - అంటే వినికిడి ఉండగానే ఇల్లు చక్కబెట్టు కోవాలి. మనం వినేది భగవద్విషయమై ఉన్నదా అనే విచారణ వుండాలి. అలా కాక పోతే నీ జీవితం వృధా. "ఇల్లు" అంటే ఈ జీవితం. మళ్ళీ ఏ ఇల్లు వస్తుందో ఎవరికెరుక?

మనసు పెట్టి చేసే నామం కోటి నామాల ఫలితం ఇస్తుంది. శనగ గింజను పానకంలో ఊరవేసినట్లు నీ మనస్సును భగవన్నామంలో ఊరవెయ్యాలి. మనసొకచోట తనువొకచోట ఉన్న వాడి జన్మ వృధా. మీరు ఏ నామమైనా చేయవచ్చు. "ఓం నమో నారాయణాయ" అనుకోవచ్చు లేదా "ఓం నమఃశివాయ" అనుకోవచ్చు. శివకేశవులకు భేదం లేదు అని చెబుతోంది స్కందోపనిషత్తు. నామం చేసేటప్పుడు ప్రపంచ ధ్యాస ఉండకూడదు. శ్రీ గురుదేవులు చెప్పేవారు, "ఒక కవి సమద్రపు ఒడ్డున కూర్చుని కవిత్వం వ్రాసుకుంటున్నాడు. అతనికి సముద్రపు హోరు వినిపించటం లేదు. ఇంతలో ఎవరో వచ్చి,"మా కుఱ్ఱవాడు ఇటుగా వచ్చాడా? అని అడుగుతాడు. "నేను చూడలేదు"

అని ఆయన చెబుతాడు. అటువంటి ఏకాగ్రత ఉండాలి" అని.

మనసార హరి భజన చేయరా। నోరార నారాయణా అనరా ।

హరి భజన మనసారా చేయమని చెబుతోంది ఈ కీర్తన. అయితే అహంకార మమకారాలు మనని బంధిస్తున్నాయి, వాటిని తొలగించుకోండి. బోధ చెవులారా వినండి. విన్నదానిని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయండి.

మనం ఇంతకు ముందు సుందరకాండ ప్రవచనం శ్రవణం చేశాం. ఆంజనేయస్వామి "జై శ్రీ రామ్" అంటూ సముద్రం పైకి లంఘించగానే వృక్షాలపైనుండి పువ్వులు జలజలా ఆయనపై రాలాయి. అప్పుడు ఆయన పువ్వులతో నిండిన చిన్ని కొండ వలె భాసించాడు. అప్పుడు ఆయన తనవైపు చూసుకుని తనలో శ్రీసీతారాములను దర్శించాడు. వృక్షాలకు మూలం భూమి. భూమి నుండి పుట్టింది సీత. ఆ విధంగా సీతను దర్శించాడు. మరి పుష్పాలు వికసించటానికి కారణం సూర్యుడు. రాముడు సూర్యవంశం వాడు. కాబట్టి రాముని దర్శనం అయింది.

రావణ సంహారం తరువాత శ్రీరాముడు అయోధ్యకు రాజుగా పట్టాభిషిక్తుడైనప్పుడు శ్రీ రాముడు అందరికీ విలువైన బహుమతులు ఇచ్చి సత్కరించాడు. ఆంజనేయునికి తన ఆలింగనాన్ని ఇచ్చాడు. సీతాదేవి రత్నాల హారం ఇస్తే, ఆ హారంలోని పూసలని పగలగొట్టి చూశాడు. కారణమడిగితే ఇందులో నా రాముడు ఉన్నాడా లేడా? అని చూశాను అని 'నా తల్లి తండ్రులు ఇక్కడ ఉన్నారు' అనిచెప్పి తన హృదయాన్ని చీల్చి అక్కడ ఉన్న శ్రీ సీతారాములను చూపించాడు హనుమంతుడు.

**'భక్తానాం హృదయాంబోజే విశేషేణ ప్రకాశతే'**- ఒకసారి శ్రీ ఏకనాథ స్వామి శిష్యులతో కాశీలో విశ్వేశ్వరుడిని దర్శించుకొని గంగను తీసుకొని రామేశ్వరం వెళ్తున్నారు. ఆ గంగతో శివునికి అభిషేకం చేసి అక్కడనుండి ఇసుక తీసుకొని కాశీకి వచ్చి గంగలో కలిపే ఆచారం ఉంది. అది మండు వేసవికాలం. దారిలో ఒక గాడిద ప్రాణాపాయ స్థితిలో ఉంటే, ఏకనాథ స్వామి ఆ గాడిదను తన ఒళ్ళోకి తీసుకుని గంగ తీర్థం తెమ్మని శిష్యులకు చెబుతారు. శిష్యులు, "స్వామీ! చాలా దూరంనుండి గంగను తీసుకువస్తున్నాం. దీనితో రామేశ్వరంలో శివునికి అభిషేకించవలసి వున్నది" అంటారు. ఏకనాథ స్వామి, "రామేశ్వరుడు నాకు ఇక్కడే ఈ

రూపంలో దర్శనం ఇచ్చాడు' అని గంగను ఆ గాడిద నోట్లో పోసి దాని ప్రాణం రక్షించాడు. భగవంతుడు సర్వ వ్యాపకుడు. అన్ని జీవరాశులలో చైతన్య రూపంలో ప్రకాశించేది భగవంతుడే. మనసారా "నారాయణా!" అంటే, "నా నాయనా!" అని అక్కున చేర్చుకొంటాడు.

అందుచేత ఎప్పటికప్పుడు మంచి విషయాలను వింటూ, అందరిలో మంచి విషయాన్ని గ్రహిస్తూ, మనకి భగవంతుడు ఇచ్చిన దేహంతో సేవ చేస్తూ జన్మను సార్థకం చేసుకొందాం. మనందరికీ అట్టి శక్తిని, భక్తినీ, సాధనా సంపత్తిని ప్రసాదించమని శ్రీగురుదేవులను ప్రార్థిస్తున్నాను. సుఖీభవ! సుఖీభవ!!"

## సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా మార్చి, ఏప్రియల్ 2020 మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొనండి.

***మార్చి 2020*** : AS 7065, 7086, 7087, 7089, 7094, 7685, 7723, 8011, 8159.

***ఏప్రియల్ 2020***: AS 5127, 7110, 7112, 7114, 7115, 7463, 7499, 8014, 8015, 8017, 8020, 8021, 8024, 8030,8032.

## చందాదారులకు విజ్ఞప్తి

*మేము పంపించిన సమర్థ సద్గురు మాసపత్రిక ప్రతులు కొన్ని తరచుగా మాకు తిరిగి వస్తున్నాయి. కాబట్టి దయచేసి పుస్తకం వెనకాల ముద్రించిన మీ చిరునామా సరిచూసుకోగలరు. ఏవైనా మార్పులు చేర్పులు వున్నట్లయితే మొదటిపేజీలో వున్న మా ఫోన్ నెంబరుకు ఫోన్‌చేసి మార్పించుకోగలరు. మేము ప్రతినెలా 5, 6 తేదీలలో పుస్తకాలు పోస్ట్ చేస్తాము. 15వ తేదీలోగా మీకు పుస్తకం చేరనట్లయితే ముందుగా మీ పోస్టాఫీస్‌లో సంప్రదించి, తరువాత మాకు తెలియజేయగలరు! దయచేసి మీ బంధుమిత్రులకు కూడా ఈ సమాచారాన్ని అందజేయగలరు!!*

# శ్రద్ధాంజలి

శ్రీబాబూజీ మహరాజ్ వారి చిరకాల భక్తులు, ఆశ్రమవాసులు, నిరంతర సేవా దురంధరులు అయిన శ్రీ పద్మనాభుని శోభనాద్రిగారు ది. 8-2-2020 శనివారంనాడు శ్రీగురుసాయుజ్యం పొందారు. వీరి వయస్సు 75 సంవత్సరాలు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె గలరు. వీరు వృద్ధాప్యం వల్ల కలిగే రుగ్మతలతో కొంతకాలంగా అస్వస్థతగా ఉంటూ వచ్చారు. చివరి క్షణాలలో శ్రీబాబూజీ మహరాజ్ వీరిని నిస్సంకల్పమైన ప్రశాంతస్థితిలో ఉంచారు. ప్రపంచ దృష్టి లేకుండా శ్రీ గురుదేవులపై దృష్టి నిలిపి శ్రీ శోభనాద్రిగారు శ్రీ గురుదేవులలో ఐక్యమయ్యారు.

శ్రీగురుదేవులు, "ఎవరు ఆశ్రమంలో నిర్దేశింపబడిన ఏ సేవ అయినా, అకుంఠిత దీక్షతో, ఏకాగ్రతతో చేస్తారో వారు తరించటం తథ్యం" అని చెప్పారు. శ్రీ శోభనాద్రిగారు 'సమర్థ సద్గురు" తెలుగు మాస పత్రిక, మరియు SAMARDHA SADGURU (QWARTERLY) ENGLISH MAGAZINE లకు మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించి, ఈ మ్యాగజైన్‌ల అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారు. వీరు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ లైబ్రరీలకు ఈ మ్యాగజైనులు పంపే ఏర్పాటు చేశారు. దీనివలన శ్రీబాబూజీ మహరాజ్‌వారు, శ్రీ మాతాజీవారు చేసే బోధలు, తదితర భక్తుల ప్రసంగాలు వివిధ ప్రదేశాలలోని భక్తులకు లభ్యమయ్యాయి. కొంతమంది భక్తులు "మాకు తెలుగు రాదు" అన్నవారిని దృష్టిలో ఉంచుకుని, సంపాదక వర్గాన్ని, శ్రీమాతాజీవారిని ఒప్పించి, శ్రీ మాతాజీవారి ఆశీస్సులతో ఏప్రియల్ 2006నుంచి, ఇంగ్లీష్ మ్యాగజైన్‌ను ప్రారంభించారు. ఈ పత్రికల గురించి భక్తులకు తెలియజేసి, క్రొత్తవారిని సభ్యులుగా చేర్చారు. ఈ విధంగా శ్రీబాబూజీ, శ్రీ మాతాజీవారి బోధలు మానవాళికి లభించేటట్లు చేశారు. భక్తి అనేది అంతరంగంలో ఉండాలి అని వీరు భావించేవారు. ప్రార్థనలో తప్పక పాల్గొనేవారు. జీవితంలో వచ్చే ఒడిదుడుకులను సమదృష్టితో చూస్తూ, గురుదేవులయందే దృష్టి నిలిపి పరమపదానికి చేరుకున్నారు.

ఆశ్రమ వాసులు, ట్రస్ట్(ల) కార్య వర్గం, సమర్థ సద్గురు కార్య వర్గం, తదితర భక్తులు తమ నివాళులను అర్పిస్తున్నారు. శ్రీ గురుదేవులు వీరి కుటుంబ సభ్యులకు మనోస్థైర్యాన్ని, సుఖ శాంతులను ప్రసాదించి కాపాడెదరు గాక!

## భాష్పాంజలి

శ్రీ సుశీల ప్రసాదగారు( నిజనామం : జమ్మి సుశీల గారు) ది. 12-2-2020 బుధవారం ఉదయం గురుసాయుజ్యం పొందారన్న వార్త ఆశ్రమ వాసులందరకీ విద్యుద్ఘాతంలా తగిలింది. కొంతకాలంగా వీరు అస్వస్థతగా ఉన్నారు. వీరి వయస్సు 82 సంవత్సరాలు. వీరికి ఒక కుమార్తె కలదు.

శ్రీ సుశీలగారు బహుముఖ ప్రజ్ఞావంతులు - కవయిత్రి, గాయని. తెలుగు భారత భాగవత గ్రంథాలలో మంచి ప్రవేశం ఉన్నవారు. శ్రీ బాబూజీ మహరాజ్ వారు డాక్టర్. వెంకట రమణ ప్రసాద్ వారిచే అష్టావధానం చేయించేవారు. ఆ ఎనిమిది మంది పృచ్ఛకులలో సుశీలగారు ఒకరు. వీరు ఎన్నో మధురమైన గీతాల రచన చేసి తన కమ్మని కంఠంతో పాడేవారు. వారి రచనలు భక్తి ప్రధానములు. శ్రీకృష్ణుని ఉద్దేశించి ఉంటాయి. కృష్ణుడు, శ్రీబాబు, శ్రీ మాతాజీ ఒకరే అని నమ్మికొలిచారు.

గుండుగొలను (1965)లో శ్రీబాబు సుశీలగారిని "నీగుణ గానము, నీ పద ధ్యానము..." అనే పాటను పాడమన్నారు. శ్రీబాబు, 'ఈ ఒక్క పాట మనసారా పాడుకుంటూ మననం చేసుకుంటే చాలు. ఇంతకంటె వేరేమీ అవసరం లేదు' అన్నారు. వీరి పాటలలో లోతైన భావాలు ఇమిడి ఉంటాయి. మచ్చుకి:

***నను నీ మురళిగా మలచుకో,***

***తీయని రాగాలు పలికించుకో ప్రభూ!***

ఈ శరీరం జడం. తన తీయని వేణుగానంతో దీనిలో చైతన్యం నింపేది కృష్ణుడు. నిన్ను నువ్వు ప్రభువుకి సర్వసమర్పణ చేసుకున్నప్పుడు నువ్వు మురళివవుతావు. ఆ మురళిలో తీయని రాగాలు పలికిస్తాడా ప్రభువు.

శ్రీ సుశీలగారు శ్రీ సద్గురుదేవులు స్థాపించిన గురుకులంలో ఐదేళ్ళు తెలుగు టీచర్‌గా తమ సేవలను అందించారు. సమర్థ సద్గురు తెలుగు మాసపత్రిక సంపాదక వర్గంలో ఒకరుగా వుంటూ ఎన్నో అమూల్యమైన రచనలను చేశారు. 2011 సంవత్సరం నుండి శ్రీ లీలా శుకులవారి "శ్రీ కృష్ణ కర్ణామృతము" గ్రంథాన్ని "సమర్థ సద్గురు" మాస

పత్రికలో వేసి భక్తులకు అందిస్తున్నారు. అంతే కాదు, శ్లోక వివరణతో పాటుగా శ్రీ కృష్ణ లీలలను తెలియజేసే మధురమైన కథలను చేర్చేవారు. అందువల్ల శ్రీ కృష్ణ కర్ణామృతానికి ఇంకా మాధుర్యం వచ్చింది.

వారి మనస్సు ఎల్లప్పుడూ శ్రీ కృష్ణునిపైనే నిలచి ఉండేది. వారు చేసిన రచనలను, భక్తి గీతాలను మరీ మరీ ఆస్వాదిస్తూ వారు నడిచి చూపించిన భక్తి మార్గంలో పయనిద్దాం.

వీరు తమకు తాము ప్రభువుకు అంకితం చేసుకుంటూ గానంచేసిన ఈ పాట భక్త హృదయాలను కదిలించి వేస్తుంది:

***బహుదూరపు బాటసారీ, ఇటురావోయీ ఒక్కసారి***

***1.అర్ధరాత్రి పయనమెచటికోయీ, పెను తుఫాను రేగనున్నదోయీ,***

***నా కుటీరమిదేనోయ్ విశ్రమింపరావోయీ। ॥బహుదూరపు॥***

***2.పయనమెచటికోయీ, నీ పయనమెచటికోయీ,***

***నీదేశమేనటోయీ, నా ఆశలు తీరెనోయ్ నీతో గొనిపోవోయ్। ॥బహుదూరపు॥***

ఆ బహుదూరానికి వెళ్ళే బాటసారి శ్రీ గురుదేవులు. మరి ఆయన మనలను విడిచి వెళితే మన గతి ఏమిటి? “ప్రభూ! మీరు చేసే అర్ధరాత్రి ప్రయాణం ఎక్కడికి? జీవితమనే పెనుతుఫానులో చిక్కుకొన్నాను. మిమ్మే నమ్మి ఉన్నదానను. నా కుటీరం (నా హృదయమే ఆ కుటీరం) ఇదే. ఈ రాత్రికి నా హృదయంలో విశ్రమించు. కావాలంటే రేపు వెళ్ళువుగాని. కాని ఇది నీ దేశమే. నేను నీ దాననే. ఇహంలో నా ఆశలన్నీ తీరిపోయాయి. ఆ పరమ పదానికి నన్ను నీతో తీసుకుపొమ్మ”ని వేడుకుంటున్నాను.

ఏలూరులో శ్రీబాబూజీ వీరింటికి వచ్చినప్పుడు, అలాగే వీరి కుటుంబం వివిధ ప్రదేశాలలో శ్రీబాబూజీని దర్శించడానికి వెళ్ళినప్పుడు జరిగిన అనేక లీలలను, అందించిన గురుబోధను వీరు డైరీలో వ్రాసుకుని, శ్రీ గురుదేవుల దివ్య చరిత్ర రచనకు అందించారు. చివరి క్షణాలలో ఆమె శ్రీగురుదేవుని స్మరణలో ఉండి గురుదేవునిలో ఐక్యమయ్యారు. శ్రీ గురుదేవులు వీరి కుటుంబ సభ్యులకు మనోస్థైర్యాన్ని ప్రసాదించెదరు గాక! వీరికి ఆశ్రమవాసులు, ట్రస్ట్(ల) కార్య కర్తలు, సమర్థ సద్గురు కార్యవర్గము తమ నివాళులను సమర్పించుకున్నారు.


మనిషి విలువ
మధువ
ఆహా! నా ప్రజలందరికీ నేనంటే ఎంత గౌరవమర్యాదలు!
1
ఇంతమంది గౌరవం పొందుతున్నానంటే నేనెంత గొప్పవాడిని!
2


కొన్ని రోజుల తరువాత
ఎలాగైనా మహారాజును బ్రతికించండి.
నా శాయశక్తులా ప్రయత్నిస్తాను మహారాణీ! ఆ పైన దైవకృప.
క్షమించండి మహారాణీ! మహారాజుగారు మనకిక లేరు.


అయ్యయ్యో! వాన పడుతోంది.
5


అయ్యో! వాన పడుతోంది. కొంచెంసేపు మా రాజుగారిని మీ వరండాలో ఉంచనిస్తారా!
6


అయ్యో!కావాలంటే
మీ చెప్పులు మా
వరండాలో
పెట్టుకోండి కానీ
శవాన్ని మాత్రం మా
ఇంట్లోకి
అనుమతించలేను.
7


మానవుడు ఈ శరీరమే
తానని తలచి,
నా అంతవాడు లేడని
విఱ్ఱవీగుతాడు. కానీ
ఒకసారి ప్రాణం పోతే ఇక
ఆ శరీరం ఎందుకూ
పనికిరాదు. కనీసం
చెప్పులకు ఇచ్చినంత
గౌరవం కూడా శవానికి
ఇవ్వరు. అందుకే ప్రాణం
ఉండగానే అసలు
నీవెవరో తెలుసుకో.
8

# సాధనే ముక్తికి మార్గం

(గత సంచిక తరువాయి) - వి. రవి కుమార్

ఆమె మనసులో ఆలోచనలను గ్రహించిన బ్రహ్మ 'పుత్రీ! నేను నీ మనస్సును గ్రహించాను. అయినా నీవు ఇంకా కొంతకాలం భూలోకంలో భోగాలను అనుభవించిన పిదపనే పరమపదాన్ని చేరుతావు. ఈశ్వరి నిర్ణయం అలా వుంది. పూర్వం లాగానే కొండంత ఆకారంతో హిమాలయాలపై సంచరించు. నీకు బ్రహ్మజ్ఞానం కలిగింది కనుక నీవు పుణ్యాత్ములను సంహరించవు. అనవసరంగా ఎవరినీ హింసించవు' అని చెప్పి అంతర్ధానమయ్యాడు. ఈసారి ఆమెకు బ్రహ్మదేవుని వరం వల్ల సుఖం గాని, కష్టం గాని కలుగలేదు. ఆమె మరల పర్వతం మీద కూర్చుని బ్రహ్మనిష్ఠలో ఆరుమాసాలు వుండిపోయింది.

ఆరు మాసముల తరువాత ఆమెకు ఆకలి అనిపించి లేచింది. కాని అన్యాయంగా హింసిచడం ఇష్టం లేక మథనపడసాగింది. ఆమెను గమనించిన వాయుదేవుడు 'కర్కటీ! నువ్వు జ్ఞానబోధ చేసి, తత్సంబంధమైన ప్రశ్నలను ప్రజలను అడుగు. ఎవరైతే సమాధానం చెప్పలేక మౌనంగా వుండిపోతారో, ఎవరికి దానిపై అభిలాష కలుగదో, వాడు ఆత్మనాశనం కోసం పుట్టాడు కనుక వాడిని తినివేసెయ్యి. ఇది నీకు న్యాయమైన ఆహారం అవుతుంది' అని చెప్పాడు.

కర్కటి వాయుదేవుని మాటలకు సంతోషించి, కొంతదూరం అన్వేషిస్తూ బయలుదేరింది. అంతలో చీకటి పడింది. ఆమె కిరాత రాజ్యంలో ప్రవేశించింది. ఆ రాజ్యపు రాజు విక్రముడు మరియు అతని మంత్రి కలిసి రాత్రిపూట తిరుగుతున్నారు. కర్కటి వాళ్ళని దొంగలని భావించి, వారిని మ్రింగివేద్దామని అనుకుని, ఒకవేళ వారికి ఆత్మజ్ఞానం వుంటే అది అన్యాయమవుతుంది కనుక తెలుసుకొనదలచి, వారిని గర్జిస్తూ ఇలా అడిగింది ... 'ఎవరు మీరు? ఇంత రాత్రిపూట ఇలా తిరుగుతున్నారు. అజ్ఞానుల్లాగా వున్నారు. నేను మిమ్మల్ని భుజిస్తాను జాగ్రత్త!' . అది విని రాజు 'ఏయ్! రాక్షసీ! నువ్వు కంటికి కనబడకుండా వుండి భయపెడదామనుకున్నావేమో! నీ రూపం చూపించు, నీ శక్తి చూపించు. నీకు భయపడేవారెవరూ లేరు, నీకేమయిన వరం

కావాలంటే కోరుకో ఇస్తాను' అన్నాడు. మంత్రిగారు కూడా 'ఓ రాక్షసీ! ఎందుకింత ఆర్భాటం? నీవు మా ముందుకు వచ్చి ఏం కావాలో కోరుకో. అంతేకాని మమ్మల్ని భయపెట్టాలని చూడకు. మేము భయపడేవారము కాదు' అన్నాడు. అది విని కర్కటి ఆశ్చర్యపోయింది. లోలోన సంతోషపడింది. వీళ్లకు చావు భయం లేదంటే ఆత్మజ్ఞానం కలిగి వుండాలి. కనుక వీరితో మాట్లాడి నా సందేహం తీర్చుకుంటాను. ఒకవేళ చెప్పలేకపోతే వారిద్దరినీ సంహరిస్తానని తలచి వారిని ఉద్దేశించి మీరెవరో తెలపండి అని ప్రశ్నించింది. దానికి మంత్రి వీరు కిరాతరాజు విక్రముడు, నేను ఆయన మంత్రిని అని తెలియజేశాడు.

ఆ తరువాత కర్కటి 'ఒక రాజు పరువు ప్రతిష్ఠలు మంత్రి మీద ఆధారపడి వుంటాయి. రాజు ఎలా వుంటే ప్రజలు అలా వుంటారు. కనుక రాజు గుణవంతుడై ఆత్మజ్ఞానియై వుండాలి. ఆత్మజ్ఞానియైన రాజు సమదృష్టితో రాజ్యపాలన చేయగలడు. కనుక మీరు బ్రహ్మజ్ఞాన (ఆత్మజ్ఞాన) శూన్యులైతే నేను మిమ్మల్ని మ్రింగేస్తాను. మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు వేస్తాను. మీరు ఆలోచించి సమాధానం చెప్పండి. నా కోరిక తీరుస్తాను అన్నారు కదా. ఇదే నా కోరిక తీర్చండి' అన్నది. అది విని రాజుగారు అడగమని కోరాడు. వెంటనే ఆ రాక్షసి బ్రహ్మజ్ఞాన సంబంధమైన ప్రశ్నలు వేసింది. అందులో ముఖ్యమైనవి .......

"1. ఒకే వస్తువు వుంది. కానీ అది అనేక వస్తువులుగా గోచరిస్తుంది. అది అన్నిటికన్నా సూక్ష్మమైనది. సముద్రం కన్నా విశాలమైనది. లక్షల లక్షల బ్రహ్మాండాలు అందులో జనిస్తూ వుంటాయి, కలిసిపోతూ వుంటాయి. అది ఏమిటి?

2. కోట్లాది కోట్ల జీవులుగల ఈ విశ్వాన్ని విస్తరింపజేసింది ఎవరు? నువ్వు బ్రతుకంతా వ్యవహారాలు చేస్తూనే వుంటావు. కొంతమందిని రక్షిస్తున్నావు, కొంతమందిని శిక్షిస్తున్నావు. ఎవరి దర్శనం చేత నిర్మల హృదయుడవై నీ కర్మలు చేయగలుగుతున్నావు?" ఇలా పలు ప్రశ్నలు పరబ్రహ్మం గురించి మార్చి మార్చి వేసింది.

-సశేషం

# సత్సంగామృతం 4

-మురళి

శ్రీబాబూజీ మహరాజ్ వారి దివ్యబోధామృతం (9-7-1980). "ఓం రాధాకృష్ణాయ నమః" ఇది యుగళమంత్రం. "ఓం నమో భగవతే కృష్ణాయ" అంటే ఏక మంత్రము. కాని ఇవి రెండు ఒకటే. "ఓం నమో భగవతే వాసుదేవాయ" అంటే ఆ వాసుదేవుడొక్కడే. "ఓం రాధాకృష్ణాయ, ఓం సీతారామాయ" అంటే యుగళ మంత్రం. అసలు ఓం అంటే ప్రణవం. అకార, ఉకార, మకారములు అందులోనే ఉన్నాయి. అందులో చాలా లోతైన అర్థం ఉంది.

ఓం రాం. ఓం ప్రణవం. రాం ఇది ఏకాక్షరం. ఓం రాం, ఓం రాం అంటూ ధ్యానం చేస్తూ ఉంటే ఓం ప్రణవంలో రాం లయించి పోతుంది. ప్రణవమే మిగులుతుంది. ఇదే ధ్యానం లోని గొప్ప విశేషం. అలా మనస్సు నిలిచి పోతుంది. ఓం రామ అన్నా కూడా రాం అనే చివరకు పలుకుతుంది. మీరు సాధన చేయండి మీకే తెలుస్తుంది. ఆ నామం అలా రుచి మరిగిన కొద్దీ ఇంకా చేద్దాం, ఇంకా చేద్దాం అని ఉత్సాహం పెరిగిపోతుంది. ఆ నామం చేసుకోక పోతే పిచ్చి పట్టినట్లుగా వుంటుంది. నల్లమందు, గంజాయికి అలవాటు పడినవారు అవి దొరకకపోతే ఎలా ఐతే పిచ్చి పట్టిపోతారో, రామ నామం చేసుకోక పోతే దానికి మించిన పిచ్చివాళ్ళయి పోతారు. అంత రుచి ఉంది తారకనామంలో. "ఇప్పుడు మీరందరూ నన్ను ప్రశ్నలు వేయండి. ఊ, సందేహించకుండా వేయండి, నేను చెప్తున్నాను కదా" అంటూ ఉండగా అక్కడ కూర్చున్నవారంతా ఎవరికి తోచిన ప్రశ్న వారు వేయటం మొదలు పెట్టారు. అంతలోనే శ్రీ బాబూజీ ధ్యానంలోకి వెళ్ళి పోయారు.

కొద్ది సేపటికి కళ్ళు తెరచి, చూశారా! మీరందరూ ప్రశ్నలు వేస్తూనే ఉన్నారు అయినా కూడా నా ధ్యానము, నామము సాగుతూనే ఉన్నాయి. మీలోనుండి వచ్చే మాటలు, ధ్వనులనుండి శబ్దము తీసుకుని నా ధ్యానములో లయించిపోయాను. మీతో మాట్లాడుతూనే ఉన్నా కూడా నేను ధ్యానంలోనే ఉన్నాను. ఇటువంటి స్థితికి మీరు కూడా చేరుకోవాలి. సవికల్ప, నిర్వికల్ప సమాధులు అన్నీ అనుభవించి వాటిలో బాగా ఆరితేరిన మహాత్ములకే యివి సాధ్యం. అయినా సాధకుడికి కష్టమేమిటి?

సాధకునికి కష్టమైనదంటూ ఏదీ ఉండకూడదు. నిజముగా ఆ భగవంతుని ఇప్పుడే చూడాలి అనుకునే వారికి కష్టమేముంటుంది? బద్ధకస్తుడికి, విషయాదులలో తేలియాడేవాడికే కష్టం. మీరు ఎంత సాధన చేస్తే అంత మంచి అనుభవాలు వస్తాయి. ఉచ్ఛ్వాస నిశ్వాసలు జరిగేటప్పుడు కూడా భగవన్నామాన్ని చేస్తుండాలి. అలా శ్వాస శ్వాసకి నామం చేస్తుంటే ఎంతో సాధన జరుగుతుంది.

"ఓం రామాయ" అని చెపితే, వినేవారు "ఓస్ ఇంతేనా! ఇది నేను రోజూ వినేదేగా" అని చులకనగా చూస్తారు. "ఓం శ్రీరామ జయరామ జయజయ రామ" ఇది మహామంత్రము. ఇది రామదాసు జపించిన మంత్రం. ఇది ఏమీ చెడు చెయ్యదు. అది చేసుకోవడానికి కూడా వీలుగా ఉండే మంత్రం.

ఇలా చేసిన సాధన వృథా పోదు. ఒక వేళ ఈ జన్మలో అనుకున్నది సాధించలేకపోయినా, పై జన్మలో చాలా ఉత్తమమైన జన్మ లభిస్తుంది. వారినే యోగ భ్రష్టులంటారు. అటువంటి వారు మహాపురుషులు, మహాత్ములై జన్మిస్తారు. వారు ఈ జన్మలో ఏపనికోసమై వచ్చారో అది పూర్తి చేసుకుని దేహాన్ని విడిచి పెడతారు. అలాగే కారణ శరీరులయిన మహాపురుషులు, యోగభ్రష్టులు గత జన్మలో మిగిలిన కొంచెం పనిని పూర్తిచేసుకుని చాలా కొద్దికాలంలోనే దేహాన్ని వదలి వేస్తారు. బుద్ధ భగవానుడు 80 సం.లు పైనే ఉన్నాడు కదా అని మీకు సందేహం రావచ్చును. ఆయన తన జీవితంలో సగం సమయానికి పైగా తపస్సుకే వినియోగించి, తాను సాధించవలసినది సాధించి, ఆ తరువాత మానవులను ఉద్ధరించటానికి, మతవ్యాప్తికి తన సమయాన్ని వినియోగించారు. ఆ తరువాత కొంతకాలానికి దేహాన్ని వదిలివేశారు. తరువాత శంకర భగవత్పాదుల వారు వచ్చారు. ఆయన బహు కొద్ది కాలంలోనే తన పనిని పూర్తిచేసుకుని దేహం చాలించారు. ఆయన తపస్సుకు విడిగా సమయాన్ని వినియోగించలేదు. తపస్సు చేసుకుంటూనే, తన పనిని నిర్వహించుకున్నారు. సదా భగవానుని యందే మనసు నిలిపి నిత్యము తైలధారవలె నామస్మరణ చేసుకున్న వారికి ఏ లోటు ఉండదు. వారు తప్పక భగవానుని చేరుకుంటారు.

# గుర్వష్టకమ్

(గత సంచిక తరువాయి)

- వారణాసి కాళీప్రసాద్ (అమెరికా)

విదేశేషు మాన్యః స్వదేశేషు ధన్యః ।
సదాచార వృత్తేషు మత్తోన చాన్యః ।
గురోరంఘ్రి పద్మే మనశ్చే న లగ్నం ।
తతః కిం తతః కిం తతః కిం తతః కిం ॥

స్వదేశంలో గౌరవింపబడి, విదేశాలలో పేరు ప్రఖ్యాతులు గడించినప్పటికీ, సదాచార పాలనలో సాటిలేని వాడని కొనియాడ బడినప్పటికీ, గురుపాద పద్మములందు మనస్సు నిలుపలేని వాని జీవితం వ్యర్థము' అని అష్టకంలోని ఈ నాల్గవ శ్లోకం తెలియజేస్తోంది.

సాధారణంగా స్వదేశంలో కృతార్థుడయ్యాడన్న గుర్తింపు, విదేశాలలో సంపాదించుకొన్న గౌరవమూ, సత్ప్రవర్తన కలిగి వుండటం సమాజంలో విజయానికి సంకేతంగా నిలబడతాయి. ఈ మూడు అంశాలు విడివిడిగా గుర్తింపు తీసుకువచ్చేవే అయినా, ఒక్కరిలోనే ఇవన్నీ కలిగి వుండటమనేది విశేషంగా చెప్పవచ్చు. మరి అలాంటి వారికి కూడా గురుపాదము దొరకనిదే సార్థకత లభించదని ఈ శ్లోకం యొక్క సారాంశం.

లోతుగా పరిశీలిస్తే, నిగూఢమైన విషయాలు వెల్లడి అవుతాయి. 'విదేశేషు మాన్యః స్వదేశేషు ధన్యః' అన్న పాదములో దేశము అన్న ప్రస్తావన ప్రాంతానికి సంబంధించినదే కాక, 'ఉనికి'కి అస్తిత్వానికి సంబంధించినది కూడా అవుతుంది. ఆ ప్రకారం మనిషి బాహ్యాపరంగా నడిపించే కార్యకలాపాలన్నీ 'విదేశం'గానూ, అంతర్ముఖమైన మానసిక ప్రవృత్తులను 'స్వదేశం'గానూ భావించవచ్చు. ఆంతరంగిక ప్రవృత్తితో సంబంధం లేకుండానే, బాహ్యా ప్రవృత్తిచేత, హెూదావలన గొప్పవాడిగా పేరు గడించవచ్చు. అది కేవలం విదేశంలో మాన్యత (గౌరవం)గానే పరిగణనలోకి వస్తుంది. మరి ఆంతరంగికంగా కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే అరిషడ్వర్గాలను జయించి, అంతరేంద్రియాలైన మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారం మీద నియంత్రణ సాధించిన వారు మాత్రము 'స్వదేశం'లో ధన్యులనబడతారు. అటువంటి వారే

దుర్లభమైన మానవజన్మను సార్థకం చేసుకున్నవారౌతారు. సాధకులైనవారు నిరంతరం బాహ్యపరమైన మాన్యత కంటే అంతఃకరణ పవిత్రత కలిగించే ధన్యత కోసం పరితపిస్తూ వుంటారు.

అలాంటి సాధకుడికి 'సదాచార' వృత్తి అన్నది ఏ ఆచార వ్యవహారాలకు సంబంధించినది కాక, కేవలం 'సత్యవస్తువు' యొక్క అన్వేషణ మాత్రమే అయి వుంటుంది. 'స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః' అని గీతాచార్యుడు కర్మయోగంలో చెప్పినట్లు సత్యాన్వేషణ మాత్రమే ఆ సాధకునికి స్వధర్మమై, తక్కినవన్నీ పరధర్మమే అవుతాయి.

అటువంటి సాధకుడికి గురుపాదపద్మముల యందు మనసు నిలుపడమే లక్ష్యమయి వుంటుందని శ్రీ శంకరులు ఈ శ్లోకం ద్వారా తెలవిస్తున్నారు.

-సశేషం

## పెద నిండ్రకొలను ఆశ్రమ బ్రాంచ్‌లో అన్నదాన కార్యక్రమము

సర్వాధిష్ఠాన సమర్థ సద్గురు శ్రీహనుమత్ కాళీ వర ప్రసాద బాబూజీ వారి పరమానుగ్రహంతో, పూజ్య యోగిని శ్రీ చంద్రకాళీ ప్రసాద మాతాజీవారి దివ్యాశీస్సులతో, శ్రీ బాబు భక్త సమాజం పెద నిండ్రకొలను, బ్రాంచ్ సభ్యులు ది. 13-2-2020 నుండి ప్రతి గురువారం పేదలకు అన్నదానం జరుప నిశ్చయించినారు. ఈ అన్నదానం



ఉదయం 11గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు జరుగుతుంది. ది.13-2-2020 గురువారంనాడు పెద నిండ్రకొలను బ్రాంచ్‌లో పూజ్య శ్రీమాతాజీవారి కర కమలములమీదుగా ఈ అన్నదాన కార్యక్రమం సుసంపన్నమైనది.

# భజ  గోవిన్దమ్

(గత సంచిక తరువాయి) - రమణ ప్రసాద్

8. **కాతే కాంతా కస్తే పుత్రః। సంసారో ఽ యమతీవ విచిత్రః।**
**కస్య త్వంవా కుత ఆయాతః।తత్త్వం చింతయ తదిహ భ్రాతః॥**

"ఎవరు నీ భార్య? నీ పుత్రుడు ఎవరు? ఈ సంసారం మిక్కిలి విచిత్రమైనది. నువ్వు ఎవ్వరి వాడవు? తమ్ముడూ ! ఈ విషయాన్ని గురించి విచారణ చెయ్యి" అని అడుగుతున్నారు శ్రీ శంకరులు.

ఈ సంసార బంధాలు, బంధుత్వాలు వ్యక్తులపై తమ ప్రభావం చూపుతాయి. సన్మార్గంలో భర్యా భర్తలు జీవితం గడుపుతారు. కొంతకాలానికి తల్లి తండ్రులు అవుతారు. మంచి భావాలతో పిల్లలను పెంచుతారు. కాని వారి ప్రేమలు కళంక రహితమైనవి కావు.



సంసారం ఒక విషమ పరీక్ష సత్ప్రవర్తన అలవరచుకోవాలి. సంసారం పట్ల విముఖత చూపాలి. సంసారం పై వ్యామోహం నిన్ను నీచ స్థితికి దిగ జారుస్తుంది. ఏ విధంగా వైరాగ్యాన్ని అలవరచుకోవాలో ఆ పద్ధతిని శ్రీ శంకరులు వివరిస్తున్నారు.

వివేకంతో ఇలా ప్రశ్నించుకోవాలి - అసలు నీ భార్య ఎవరు? నీ పుత్రుడెవరు? విచారించి చూస్తే పెళ్ళికి ముందు నీ భార్య తన తండ్రి కూతురు. భార్యా భర్తల జన్మలు వేరు. ఈ జీవితాలు క్షణ భంగురాలు. ఎవరు ముందు పోతారో ఎవరు తరువాతో ఎవరికెరుక? జనన మరణ యాత్రలో ఇది ఒక మజిలీ. కొంతకాలం భార్య భర్తగా సంసారం చేస్తారు. తరువాత విడిపోతారు.

ఉపనిషత్తులలో ఒక కథ ఉంది : ఒక దంపతులు ఉంటారు. వారి ఏకైక కుమారుడు మరణిస్తాడు. వారు తీరని దుఃఖంతో ఉంటే, ఒక మహాత్ముడు వచ్చి ఆ దంపతులను ఓదార్చటానికి ప్రయత్నిస్తాడు.

'ఎవరికైనా మరణం అనివార్యం  కాబట్టి దుఃఖ పడవద్దు' అని నచ్చ జెపుతాడు. చివరికి వారి దుఃఖాన్ని చూడలేక, ఆ మహాత్ముడు తన దివ్య శక్తులను ఉపయోగించి ఆ బాలుని బ్రతికిస్తాడు. అతడు కళ్ళు తెరుస్తాడు. ఆ మహాత్ముడు బాలునితో, 'లే నాయనా! నువ్వు బ్రతికావు సంతోషంగా ఉందా? చూడు నీ తల్లి నీ గురించి ఎడతెరపి లేకుండా దుఖిఃస్తోంది. నీ  తండ్రి ఎప్పుడు కళ్ళు తెరిచి చూస్తావా? అని ఎదురు చూస్తున్నాడు' అంటాడు. ఆ బాలుడు తన తల్లి తండ్రులను చూసి 'మీరు ఏ జన్మలో నా తల్లి తండ్రులు? ఒక జన్మలో నేను పుత్రుడిని. ఇంకొక జన్మలో నేను తండ్రిని. మీరు ఏ తల్లి తండ్రులగురించి మాట్లాడుతున్నారు?' అని అడుగుతాడు. మన బాంధవ్యాలు ఈ రీతిగా ఉంటాయి.

మనం ఎక్కడనుంచి వచ్చాం? మన గమ్య స్థానం ఏమిటి? అని శంకరులు గురుస్థానంలో ఉండి ఒక తమ్ముడికి విచారణ చేయమని హెచ్చరిస్తున్నారు.

"ఇహలోకంలోని బంధాలు మారేవే. ఈ రోజున అవి నిత్య సత్యాలుగా గోచరించవచ్చు. రేపు ఉండవు. కాబట్టి భగవంతునితో బాంధవ్యం ఏర్పరుచుకో"  - శ్రీ శారదా దేవి.

-సశేషం

**సమర్థ సద్గురు మాసపత్రిక పాత ప్రతులను ఆన్‌లైన్‌లో చదవడానికి మీ స్మార్ట్‌ఫోన్‌తో ఈ ప్రక్కన ఇవ్వబడిన QR CODE స్కాన్ చేయండి.**

## శ్రద్ధాంజలి

శ్రీబాబు చిరకాల భక్తులు, ఆశ్రమ స్థిరనివాసులు అయిన పోలుకొండ వీరమ్మగారు 29-1-2020 బుధవారం నాడు శ్రీసద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 95 సంవత్సరాలు. సద్గురుదేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక!

వీరి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమంలో కార్యక్రమాలు

**మార్చి 2020**

7 శని - శనిత్రయోదశి.

9 సోమ - పౌర్ణమి - హోళీ - శ్రీసద్గురుపాదపూజ.

18 బుధ - శ్రీగురుదశమి - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ.

22 ఆది - మాసశివరాత్రి

24 మంగళ - అమావాస్య

25 బుధ - శ్రీ శార్వరి నామ సంవత్సర ఉగాది. ఉదయం 11గం.లకు పంచాంగ శ్రవణం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

**ఏప్రియల్ 2020**

2 గురు - శ్రీరామ నవమి, తె.జా 5-30ని॥ శ్రీసద్గురుపాదపూజ, ఉదయం 11గం. శ్రీసీతారాముల సామూహిక కళ్యాణ మహోత్సవం, భక్తసమారాధన.

8 బుధ - పౌర్ణమి - శ్రీ సద్గురుపాదపూజ

17 శుక్ర - శ్రీగురుదశమి. - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ.

21 మంగళ - మాసశివరాత్రి

25 శని - అక్షయ తృతీయ. శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

28 మంగళ - శ్రీ శంకర జయంతి, శ్రీబాబు బృందావనమూర్తి ప్రతిష్ఠ 25వ వార్షికోత్సవము - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

మీ మాసపత్రిక చందా నెంబరు LM అనే అక్షరాలతో ప్రారంభమయితే మీ చందా గడువు ఇప్పటికే ముగిసినది. అయినా శ్రీగురుదేవుల ఆధ్యాత్మిక సంపద అందరికీ అందజేయాలనే మహదాశయంతో ట్రస్టువారు స్వంత ఖర్చుతో ఇంకా పత్రిక మీకు పంపుతున్నారు. కనుక దయచేసి 1,116 రూలు చెల్లించి మీ చందాను పునరుద్ధరించుకొనవలసినదిగా విజ్ఞప్తి.

# సమదృష్టి

- పాలూరి కాళీ ప్రసాద్

**దృషద్విచిత్ర తల్పయోర్భుంజగ మౌక్తిక స్రజోః**
**గరిష్ఠ రత్న లోష్టయోః సుహృద్విపక్షపక్షయోః**
**తృణారవిందచక్షుషోః ప్రజామహీమహేంద్రయోః**
**సమం ప్రవర్తయన్మనః కదా సదాశివం భజే॥**

మనం జీవితంలో ప్రతిరోజూ ప్రతి విషయంలోనూ నాది, పరాయిది; మిత్రుడు, శత్రువు; గొప్పది, తక్కువది; ఇష్టమైనది, ఇష్టం లేనిది ఇలా భేదదృష్టితోనే చూస్తూ వుంటాం. మెత్తటి పరుపులున్న పెద్ద మంచం శయనిస్తే అదే సుఖం అనుకుంటాం. కటిక నేల మీద పడుకోవాలంటే డీలా పడిపోతాం. మన మిత్రులు కనిపిస్తే ముఖం చేటంత చేసుకుంటాం. శత్రువులు కనిపిస్తే ముఖాన్ని మాడ్చుకుంటాం. తెల్లగా వుండేవారు, పెద్ద పెద్ద కళ్ళు గలవారు, లావుగా లేనివారు ఇలా అందానికి కొన్ని నిర్వచనాలు మనమే చెప్పుకుని అలా కనబడిన వారిని ఆరాధిస్తాం. దానికి వ్యతిరేక లక్షణాలతో వున్నవారిని ఆటపట్టించడమో, ఈసడించుకోవడమో చేస్తాం. డబ్బు, అధికారం వున్నవాడిని అతిగా గౌరవిస్తాం. పేదవాడిని నెట్టివేస్తాం.

ఈ పైన చెప్పినవన్నీ మనలోనే మనకు తెలియకుండా అంతర్లీనంగా వున్న రాక్షస లక్షణాలు. మన పురాణాలలో కనిపించే అనేకమంది రాక్షసులలో ఇవే లక్షణాలు బహిరంగంగా కనిపిస్తాయి. అందులో అందరికంటే బలవంతుడు, దుర్మార్గుడు అయిన రావణాసురుడు తాను సదాశివుని సేవించుకోవాలంటే ముందు తనకు ఎటువంటి దృష్టి అలవడాలో శివతాండవ స్తోత్రంలో భాగమైన పై శ్లోకంలో చెబుతున్నాడు.

**'నా రుద్రో రుద్రమర్చయేత్'** - రుద్రుడు కానివాడు రుద్రుని అర్చించరాదు అనేది నియమం. అందుకే మనం శివాభిషేకం చేసుకోవాలంటే ముందుగా మహాన్యాసంతో మనలో ప్రతి అంగంలో వున్న శివుని స్మరించి, మనం శివ స్వరూపాన్ని పొందాలి. అప్పుడు కానీ మనకు అభిషేకానికి అనుజ్ఞ ఇవ్వరు.

మనం శివునిగా మారాలంటే ఆయన లక్షణాలను మనం ముందుగా అలవరచుకోవాలి కదా. అవే ఈ శ్లోకంలో చెప్పబడ్డాయి.

కఠిన శిలను విచిత్ర తల్పాన్ని, పాముల దండను ముత్యాలహారాన్ని, మట్టిముద్దను శ్రేష్ఠమైన రత్నాన్నీ, శత్రువును స్నేహితుని, గడ్డిపోచలలాంటి కళ్ళు గలవాడిని అరవిందనేత్రుడిని, సామాన్య ప్రజానీకాన్ని. మహేంద్రుడిని సమదృష్టితో చూడటం ఆ శివుని లక్షణం. ఆ నీ లక్షణాన్ని నేనెప్పటికి అలవరచుకొని నీ సేవకు అర్హత సంపాదిస్తాను తండ్రీ! అని రావణుడు ప్రశ్నిస్తున్నాడు.

మనం సాధారణంగా దారిద్ర్యానికి కుచేలుడిని, ఐశ్వర్యానికి కుబేరుడిని ప్రతీకలుగా చెప్పుకుంటాం. మనకు అవకాశం వస్తే కుబేరుడితోనే స్నేహం చెయ్యాలనుకుంటాము. కానీ కుచేలుడితో కాదు కదా! అలాగే పైన చెప్పిన జతలన్నింటిలో మనం రెండవ వాటినే ఎంచుకోవాలనుకుంటాం. కానీ మొదటివాటిని కాదు. భగవంతుని దృష్టిలో ఆ భేదాలేవీ వుండవు. పదహారువేల తరుణులను పెండ్లాడిన, సిరిగల దేవుడైన శ్రీకృష్ణునికి కుచేలుడు ప్రాణమిత్రుడు. అలాగే ఇల్లిల్లూ తిరిగి భిక్షాటన చేసుకునే శివుడికి కుబేరుడు ప్రాణమిత్రుడు.

కృష్ణుడు వెన్నముద్దను ఎంత ఇష్టంగా తిన్నాడో, మట్టిముద్దనూ అంతే ఇష్టంగా స్వీకరించాడు. శివుడు భక్తులందరూ సమర్పించిన నైవేద్యాలను ఎలా స్వీకరించాడో, హాలాహలాన్ని కూడా అలాగే స్వీకరించాడు. ఒకరు పాములను దండలుగా ధరించినా మరొకరు ముత్యాల హారాలను ధరించినా, ఒకరి కుమారుడు గడ్డిపోచలాంటి సన్నని కళ్ళుగల వినాయకుడైనా, ఇంకొకరి కుమారుడు అరవిందనేత్రుడైన మన్మథుడైనా శివకేశవుల స్నేహానికి ఇవేమీ అడ్డుకాలేదు. వారిద్దరిలో ఎటువంటి భేదదృష్టీలేదు. అసలు వారిద్దరికీ భేదమే లేదు.

మనం కూడా అన్నింటా అటువంటి సమదృష్టిని అలవరచుకొన్నప్పుడే ఆ పరమేశ్వరుని ఆరాధనకు యోగ్యులౌతాము. అంతేకానీ నిరంతరం సృష్టిలో ప్రతిదానిలో భేదభావాన్నే చూస్తూ, సాటి జీవులను హింసిస్తూ మనం ఎన్ని పూజలు చేసినా ఆ పరమాత్మ వాటిని స్వీకరించడు. ఈ సమదృష్టిని సాధించడమే యోగమంటే - సమత్వం యోగముచ్యతే.

# కైవల్యోపనిషత్

(గత సంచిక తరువాయి) - రేఖ

సన్యాసికి వేరే ధర్మాలు, పద్ధతులు, అలాగే గృహస్థునకు వేరే ధర్మాలు పద్ధతులు వుంటాయి. వాటిని తప్పకుండా ఆచరించాలి. లేకపోతే వారి జీవితం వృథా అయిపోతుంది. మహాత్ముల సన్నిధిలో ఒక ఉపాసన తీసుకుని, ప్రతి రోజూ నిర్ణీత సమాయనికి ధ్యాన ప్రక్రియ కొనసాగించాలి. ఆహార వ్యవహారాలు, అనారోగ్యానికి మందులు సమయానుకూలంగా తీసుకుని దేహం దృఢంగా వుండటం కోసం చేస్తామే, మరి ధ్యానం ఎందుకు చేయలేక పోతున్నాం? చేయగలం. ధ్యానానికి ఏమీ ఖర్చు లేదు. అశుచి లేదు. దృఢసంకల్పంతో ధ్యానానికి కూర్చున్నప్పుడు మనస్సు నీకు సహకరించి, నీ హృదయంలో ప్రకాశిస్తున్న స్వామి దివ్యచరణార విందాల యందు నిలిచిపోతుంది. ఈ అభ్యాసం ద్వారా జీవుడు తన దేహ బంధాలను, పాశాలను దహించి వేస్తాడు.

ఎవరు ఈ మధనం ద్వారా సమస్త పాశాలను దహించివేస్తారు? పండితుడనేవాడు దహించి వేస్తాడు. ఈ విషయంలో శ్రీగురుదేవులు భగవద్గీతలోని 4వ అధ్యాయం - జ్ఞానయోగంలోని 19వ మంత్రం తరచు చెబుతూ వుండేవారు.

**యస్య సర్వే సమారంభాః కామ సంకల్ప వర్జితాః।**

**జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణం తమాహుః పండితం బుధాః॥**

జ్ఞానాగ్ని అంటే చాలా గొప్పది, మనకి అందనిది అని అనుకుంటారేమో. గురువు సన్నిధిలో వున్నారు కాబట్టి 'ధ్యానాగ్ని దగ్ధ కర్మాణం' ముందర ధ్యానం అనే అగ్నిని మొదలు పెట్టండి. ధ్యానాగ్ని అంటే కూడా మనస్సు లొంగకపోతే, గురువులు ప్రసాదించిన మంత్రం (నామం) జపం చేయాలి. నామాగ్నిని పుట్టించాలి. ఎవరైతే ఆ మంత్రాన్ని తైలధారవలె (అంటే నామానికి, నామానికి మధ్య తెరపి లేకుండా) జపిస్తారో, (జపమాలలో కొలికి పూస కోసం ఎదురు చూడకుండా చేసే) ధ్యానాగ్ని తనలోకి తాను వెళ్ళి తనను తాను గుర్తిస్తాడు.

భగవద్గీతలో జగద్గురువు ఇలా చెప్పారు 'ఎవరి సమస్త కర్మలు కోరిక, సంకల్పం లేకుండా, కర్మఫలాన్ని ఆశించకుండా మొదలు పెడతారో అనేది పరమాత్మను చేరుకోవడానికి తనలోకి తాను వెళ్ళి తనను తాను గుర్తించే ప్రయత్నం అని అర్థమవుతుంది. భగవద్గీతలో జగద్గురువు ఇలా చెప్పారు 'ఎవరి సమస్త కర్మలు కోరిక, సంకల్పం లేకుండా, కర్మఫలాన్ని

ఆశించకుండా మొదలు పెడతారో వారి యొక్క కర్మలు అన్నీ జ్ఞానమనే అగ్నిలో దహింపబడతాయి. ఆ విధంగా కర్మలు చేసేవారే పండితుడు అని విజ్ఞులు పలుకుతున్నారు' అని శ్రీకృష్ణ పరమాత్మ శెలవిచ్చారు.

అయితే మన గురుదేవులు మనకి ఏం చెప్పారు - ఏ భక్తుడైతే ధ్యానంతో (ధ్యానాగ్ని) కామసంకల్పములు వర్జించి, కర్మలను చేస్తారో, వారి కర్మలు జ్ఞానమనే అగ్నితో రహితంఅవుతాయి.

జ్ఞానాగ్నికి, ధ్యానాగ్నికి, నామాగ్నికి విడదీయడానికి లేదు. ఏదైనా ఒకటే పని చేస్తుంది. అట్టి ప్రయత్నంలో పాపకర్మలకి తావే వుండదు. కర్మలు దగ్ధమయి నిష్కామబుద్ధితో ఆచరిస్తే చిత్తశుద్ధి కలిగి, ఆత్మజ్ఞానం తప్పక పొందుతాడు.

-సశేషం

## *బెంగళూరు ఆశ్రమ బ్రాంచ్ సంస్థాపనము*

గత కొన్ని సంవత్సరాలుగా బాబూ భక్త సమాజ్, బెంగళూరు భక్తులు శ్రీమాతాజీ వారిని కలిసి, శ్రీకాళీ గార్డెన్స్ ఆశ్రమంలో జరిగే విధంగా కార్యక్రమాలు బెంగళూరులో జరపాలంటే, ఒక బ్రాంచ్ అవసరం ఎంతైనా ఉన్నదని విన్నవించుకొన్నారు. శ్రీ మాతాజీవారి అనుమతితో ముందడుగు వేసి, ఇటీవల అమృతహళ్ళి, యలహంక ప్రాంతంలో ఒక 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ కొనాలని నిర్ణయం తీసుకోవటం, ది.27-1-2020న శ్రీమాతాజీవారి సమక్షంలో ఆ ఫ్లాట్ ఆశ్రమం పేరిట రిజిస్ట్రేషన్ చేయటం జరిగింది. ఆ తరువాత మీటింగ్‌లో శ్రీమాతాజీ, ఏ విధంగా కార్యక్రమాలు చేయాలో సభ్యులకు వివరించారు. మే15,16,17వ తేదీలలో ఆశ్రమ గృహ ప్రవేశము, శ్రీ సద్గురు పాద పూజ, సత్సంగ కార్యక్రమాలు చేయాలని శ్రీ మాతాజీవారు నిర్ణయించారు.

అవిశ్రాంతంగా బాబూ భక్త సమాజ్‌వారు కృషి చేసి, ఈ ఫ్లాట్ కొనుగోలుకి కావలసిన ధనం అక్కడి వారు, ఇతర ప్రదేశాలవారు కలిసి విరివిగా విరాళాలు ఇచ్చి బెంగళూరులో ఆశ్రమ బ్రాంచ్ స్థాపనకు దోహదం చేశారు. వీరందరికీ శ్రీబాబూజీవారి, శ్రీమాతాజీవారి దివ్యాశీస్సులు అందజేస్తున్నాం. త్వరలో బెంగళూరు భక్తులందరూ కలసి మెలసి కార్యక్రమాలు చేస్తూ శ్రీబాబూజీ ప్రారంభించిన విశ్వమత ప్రచారం ఆ ప్రదేశం అంతటా జరిగేటట్లు చేస్తారని ఆశిద్దాం.

# సమర్థ సద్గురు నాధుని దివ్య చరిత్ర

## విశ్వనాధం మావయ్యతో శ్రీబాబు

- కీ.శే. విజయేశ్వరానంద ప్రసాద్

1966లో జరిగిన ఉత్తరదేశ యాత్రలలో శ్రీ బాబు విశ్వనాధం మామయ్యతో బాటు అత్తయ్యను కూడా ప్రయాణం చేయించి, యిద్దరితోనూ యాత్ర చేయించారు. తన ప్రత్యేక మడీ, ఆచారాలను తాను కాపాడుకుంటూనే అత్తయ్య కూడా ఆ మహదవకాశాన్ని చక్కగా వినియోగించుకొని ఆనందం పొందింది. తమకు దగ్గరగా వచ్చిన మామయ్య, భౌతికంగా దగ్గర కాలేక పోయిన అత్తయ్య యిద్దరూ శ్రీ బాబు బిడ్డలే. ఇద్దరూ శ్రీ బాబు పరమానుగ్రహానికి పాత్రులైన వారే!



ధ్యానం అంటే మామయ్యకు నచ్చేది కాదు. "ఎదురుగా చక్కగా బాబు కనిపిస్తుంటే చూస్తూ సంతోషించక, ధ్యానం ధ్యానం అంటూ కళ్ళు మూసుకుంటే ఏం కనబడుతుందిరా, కటిక చీకటి తప్ప?" అనేవారు. ఎవరి అనుభవం వారిది.

ఒకసారి మామయ్య శ్రీ బాబు వద్దకు వెళ్ళి "బాబూ! నేను తరించాలంటే, యిలా నీ దగ్గరే ఉంటే సరిపోతుందా? లేక ఇంకేమైనా చెయ్యాలా?" అని అడిగారు. శ్రీ బాబు తరించటం అంటే ఏమిటి మామయ్యా?" అని అడిగారు. మామయ్య "నా మొహం! నాకు మాత్రం ఏం తెలుసు? అందరూ తరించాలి, తరించాలి అంటుంటే నేనూ అన్నాను. నా కోరిక మాత్రం నీలో చేరిపోవటమే" అన్నారు.

శ్రీ బాబు "అలా జరగాలంటే నువ్వు, అంటే నీ మనస్సు, నిజంగానే నా దగ్గరే ఉండిపోవాలి. అలా ఉండిపోగలిగితే యింకేమీ అవసరం లేదు మామయ్యా! కాని నువ్వు బలవంతాన నా దగ్గరే ఉన్నా, నీ మనస్సు మీ ఆవిడమీదకు , ఆవడల మీదకు, దక్షిణల మీదకు, తాంబూలాల మీదకు పరుగెత్తకుండా ఉంటుందా? నిజం చెప్పు" అన్నారు. మామయ్య "అదెలా కుదురుతుంది బాబూ? అవి కూడా కావలసినవే కదా? " అన్నారు. శ్రీ బాబు "అందుకే, మామయ్యా! నీ మనస్సు అలా తిరుగుళ్ళు మాని నా దగ్గరే ఉండిపోవాలంటే నీకు నేను లక్ష్యార్థమును యిస్తాను. దానిని

చక్కగా అనుష్ఠించుకో" అన్నారు.

మామయ్య "ఆ ధ్యానాలూ, ఆ నిష్ఠలూ నాకు కుదరవు బాబూ! ధ్యానమంటూ కళ్ళు మూసుకుని కూర్చోవటం, దీక్ష అనో, నిష్ఠ అనో పేరు పెట్టుకుని, హాయిగా అన్నీ తినకుండా నోరు కట్టేసుకోవటం నా వల్ల కాదు" అన్నారు. శ్రీ బాబు "నువ్వు ఆ నియమాలేవీ పెట్టుకోక పోయినా ఫరవాలేదులే మామయ్యా! నేను చూసుకుంటాను. నన్ను తలచుకుంటూ, నీ కిచ్చిన మంత్రం మననం చేసుకుంటూ ఉండు చాలు. అయితే ఒక్కమాట మాత్రం యివ్వాలి" అన్నారు. "మళ్ళీ అదేమిటి బాబూ?" అన్నారు మామయ్య. శ్రీ బాబు "ఏమీ లేదు; నీకిచ్చిన మంత్రం ఫలానా అని మాత్రం ఎవరితోనూ చెప్పకు" అన్నారు. మామయ్య "అంతే కదా! సరేలే" అన్నారు.

1988లో శ్రీ బాబు అవతార పరిసమాప్తి జరగటమూ, అంతకంటె ముందుగానే అత్తయ్య దేహం చాలించటమూ, యివన్నీ తట్టుకోలేక మామయ్య చాలా డీలా పడిపోయారు. తన బలహీనతలన్నీ తెలిసి కూడా తన బోటి అతి సామాన్యుని శ్రీ బాబు అంతగా అర్థం చేసుకుని చేరదీసి ఆదరించారు. ఇక ఆ ఆదరణ తనకి ఎక్కడ లభిస్తుంది? అనుకున్నారు. కాని పూజ్యశ్రీ మాతాజీ ఆయనకు ఆ లోటు ఎంత మాత్రం రానివ్వకుండా, యితోధికమైన ప్రేమతోనూ , అభిమానంతోనూ ఆయనను ఆదరించి గౌరవించారు.

ఎంత అస్వస్థతగా ఉన్నా, ఎన్నడూ మామయ్య శ్రీ దేవీశరన్నవ రాత్రి పూజలకు వచ్చి పౌరోహిత్యం నెరపకుండా ఉండేవారు కాదు. అలాగే 2001లో కూడా, అనారోగ్యంగా ఉన్నా, మామయ్య ఆశ్రమానికి వచ్చి నవరాత్రి పూజలకు పౌరోహిత్యం వహించి, ప్రారంభింప చేశారు. కాని, సుస్తీ ఎక్కువ కావటం వలన వారిని ఆశ్రమ హాస్పిటల్లో చేర్చవలసి వచ్చింది. అక్కడ చికిత్స పొందుతున్నా విశ్వనాథం మామయ్య మనసంతా పూజల మీదనే ఉన్నది. పూజలు సమాప్తమై దీక్షా విరమణ జరిగే వరకూ శ్రీ బాబు ఆయనను అలా శరీరంతో నిలిపి ఉంచారు.

దీక్షా విరమణ జరిగిన వెంటనే పూజ్యశ్రీ మాతాజీ ఆసుపత్రికి వెళ్ళి మామయ్య శిరస్సుపై అక్షతలు వేసి ఆశీర్వదించారు. "ఎలా ఉన్నావు మామయ్యా? ఇప్పుడు నీకేమనిపిస్తున్నది?" అని శ్రీమాతాజీ అడిగారు.

మామయ్య ఎంతో తృప్తిగా "నాకు ఎంతో హాయిగా ఉందమ్మా! శ్రీ బాబే యీ దసరా దీక్ష కూడా నేను బ్రతికి ఉండగా పూర్తి చేసి, వారే స్వయంగా వచ్చి నాపై అక్షతలు వేసి ఆశీర్వదించినంత ఆనందంగా ఉన్నది. శ్రీ బాబు అవతారం చాలించి పదమూడేళ్ళైనా, నీలోనే ఆయన్నిచూసుకుంటూ, ఆ ప్రేమాభిమానాలనే నీ నుండి పొందుతూ యిన్నాళ్ళూ గడిపానమ్మా! ఈసారి మాత్రం, నేను దసరా పూజలకు యింటి వద్ద బయలుదేరే సమయంలోనే 'ఇది నాకు ఆఖరి దసరా అవుతుంది' అనిపించింది. అందుకనే యింట్లో 'ఈ దసరా పూజల తరువాత నేను తిరిగి యింటికి రాను. అక్కడే ఉండిపోతాను' అని చెప్పి వచ్చాను.

నీ చల్లని చేతులతో నన్ను ఆశీర్వదించావు తల్లీ! ఈ జన్మకిది చాలు. ఇక నేను నిశ్చింతగా బాబు దగ్గరకు వెళ్ళిపోతాను" అన్నారు. శ్రీ మాతాజీ రాత్రి పదకొండు గంటల వరకు మామయ్య వద్దనే ఉండి చక్కని బోధను అందించి, మామయ్యను లక్ష్యార్థ స్మరణలోనే నిలిపి వెళ్ళిపోయారు.

ఆ మరునాడు ఉదయమే మామయ్య తమ పార్థివ శరీరాన్ని విడిచి శ్రీ బాబులో కలిసిపోయారు. సాయంత్రం శ్రీ సద్గురు పాదపూజ జరిగింది. పాదపూజానంతరం భక్తులందరూ విశ్వనాథం మామయ్యను స్మరించుకుని శ్రద్ధాంజలి ఘటించారు.

## హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

**మార్చి 2020**

9 సోమ - పౌర్ణమి - హోళీ - సా॥ 5-30 గం. శ్రీసద్గురుపాదపూజ.

18 బుధ - శ్రీగురుదశమి - సా॥ 5-30 గం. శ్రీసద్గురుపాదపూజ.

25 బుధ - శ్రీ శార్వరి నామ సంవత్సర ఉగాది. ఉదయం 11గం. శ్రీసద్గురుపాదపూజ.

**ఏప్రియల్ 2020**

2 గురు - శ్రీరామ నవమి

8 బుధ - పౌర్ణమి

17 శుక్ర - శ్రీగురుదశమి.

విష్ణు  కథలు

# శ్రీ శంకర భగవత్పాదులు

(గత సంచిక తరువాయి) -రమణ ప్రసాద్

కాపాలికుని పలుకులను విని ఆచార్యులవారు నిరుపయోగమైన ఈ శరీరం కూడ ఒక ప్రయోజనానికి ఉపయోగపడుతుంది అని సంతోషించి "ఓయీ! నీ కోర్కె తీర్చటానికి నేను అంగీకరిస్తున్నాను. కాని ఈ విషయం నా శిష్యులకు తెలియనీయకు. నేను ఏకాంతంగా కూర్చుని ధ్యానం చేసుకుంటూ ఉంటాను. ఆ సమయంలో నీ కార్యం నిర్వర్తించుకోవచ్చును" అన్నారు. కాపాలికుడు సంతోషించి వెళ్ళిపోయాడు.



ఒకనాడు ఆచార్యులవారు ఏకాంతంగా వున్నారు. శిష్యులందరూ ఎవరి పనిలో వాళ్ళు ఉన్నారు. ఆచార్యుల వారి వద్ద ఎవరూ లేరు. ఇదే మంచి సమయం అని కాపాలికుడు ఆచార్యుల వారిని సమీపించి ఆయన శిరస్సు ఖండించటానికి కత్తిని పైకెత్తాడు. సరిగా అదే సమయానికి పద్మపాదులు హఠాత్తుగా ఎక్కడినించో వచ్చారు. ఆచార్యుల వారు ధ్యానముద్రలో ఉన్నారు. "హహ్హాహ్హా!" అని వికటాట్టహాసం ఆచార్యులవారికి వినిపించింది. వారు కనులు తెరిచి చూసే సరికి కాపాలికుని శరీరం ఖండ ఖండాలుగా చీల్చబడి ఉంది.

"ఏమిటిది! ఎవరు ఇతనిని ఇలా చీల్చారు?" అని అడిగారు. పద్మపాదుల వారు "నాకేమీ తెలియదు నేను గంగాతీరంలో ఉన్నాను. నాలో ఏదో శక్తి ప్రవేశించినట్లయింది. నేను ఎలా వచ్చానో ఇతనిని చీల్చినది ఎవరో నాకు తెలియదు" అన్నారు.

"నువ్వు ఏ మంత్రమైనా ఉపదేశం పొందావా?" అని శంకరులు

ప్రశ్నించారు. "నృసింహ మంత్రం ఉపదేశం పొందాను. ఆ స్వామి నన్ను మాయచేసి ఒక బోయవాడిగా దర్శనం ప్రసాదించారు. అవసరమైనప్పుడు వస్తాను అని మాత్రం అన్నారు. ఈ సమయంలో వారే నన్ను ఆవేశించి ఉంటారు" అన్నాడు.

గంగా తీరంలో ఉన్న పద్మపాదుల వారిని నృసింహ స్వామి ఆవేశించారనీ వారే ఈ కాపాలికుని చీల్చి వేశారనీ, ధ్యానంలో ఉండగా తనకు వినిపించిన అట్టహాసం నృసింహస్వామిదేనని ఆచార్యుల వారు గ్రహించారు.

**అద్వైతదర్శనం :**

ఏది సత్యం? ఏది అసత్యం? ప్రపంచంలో తత్త్వవేత్తలందరూ వేసుకున్న మౌలిక ప్రశ్న ఇది? కనపడే ఈ దృశ్యం- దీని అసలు స్వభావం ఏమిటి? ఏది అసలు సిసలైన సత్యం? శంకరుడు కూడా ఇదే ప్రశ్న వేసుకున్నారు. దానికి సమాధానంగా "బ్రహ్మసత్యం, జగన్మిథ్య, జీవో బ్రహ్మైవ న పరః" బ్రహ్మ ఒక్కటే సత్యం. ఈ జగత్తు మిధ్య. జీవము బ్రహ్మము ఒక్కటే. ఈ రెండూ వేరు కాదు అనే నిర్ణయానికి వచ్చారు. నిజంగా ఉన్నది ఒక్కటే. రెండవది ఉన్నట్లుగా కనిపిస్తోంది కాని అది నిజంగా లేదు. అంటే భ్రాంతిగా, మిథ్యారూపంలో ఉన్నది. సూర్యుడు ఉదయించగానే చీకటి తొలగినట్లు జ్ఞానోదయం కాగానే మిథ్య అనే చీకటి మాయమవుతుంది.

-సశేషం

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - PALURI SIVA RAMA KALI PRASAD